THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 198 | హైదరాబాదు బుధవారం 28 జులై 1965 6 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి నెం. H 92

ఆకాశంలో రంగుల కాంతి మండలం

బ్రిస్బేన్, జులై 27

ఆస్ట్రేలియాలోని అతిప్రధానమైన బాంబర్ స్థావరంపైన ఒక పెద్ద కాంతి మండలాన్ని చూసి విమానశాఖాధికారులు కలగుండుపడినారు. ఈ బాంబర్ స్థావరం సెంట్రల్ క్వీన్స్‌లాండ్ లోఉంది. ఈ కాంతిమండలాన్ని చూసినవారు అదిచంద్రునిఅంత ఉందనీ, పసుపురంగునుండి ఆకుపచ్చకు, నీలానికి రంగులు మార్చిందనీ, ఐదునిమిషాలు కనిపించి అదృశ్యమయిందనీ చెబుతున్నారు.

కడపజిల్లాలో ఘర్షణలు

ఒకరి మృతి, 7 గురికి గాయాలు

హైదరాబాదు, జులై 27

కడపజిల్లా బారటవల్లి గ్రామంలో గత ఆదివారం ముప్పదిమంది జిల్లెమలు, గొడ్డళ్ళతో దాడిచేయగా ఒకరు చనిపోయారు. ఆతని సోదరునికి గాయాలు తగిలినవి. ఈ జిల్లాలోని మరో గ్రామం ఆలవాలపాడులో ఇదే రోజు ఇరువర్గాలు కొట్లాడుకొనడంవల్ల అగ్గిరికి తుపాకి గుండు దెబ్బలు తగిలాయి. ఒక వర్గం గుడిపైన మరోవర్గం ఇంటిపైన ఎక్కి కాల్పులు జరుపుకున్నారు. ఒక కాలిబాటపై వివాదం చెలరేగింది.

నాల్గురోజుల పర్యటనకై ప్రధాని శాస్త్రి యుగోస్లావియాప్రయాణం

ఇండియా-యుగోస్లావు మిత్రత్వ సంబంధాలలో కొత్త అధ్యాయానికినాంది

న్యూఢిల్లీ, జులై 27

భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈసాయంత్రం ప్రత్యేకభారత వైమానిక శాఖ విమానంలో నాల్గు దినాల యుగోస్లావియా పర్యటనకయి బయలుదేరి బొంబాయి వెళ్ళారు. శ్రీ శాస్త్రి ఈరాత్రి కొంతసమయం బొంబాయిలో గడిపి అక్కడినుండి బెల్‌గ్రేడ్‌కు ప్రయాణమౌతారు.

విమానాశ్రయంవద్ద శ్రీశాస్త్రికి కేంద్రమంత్రులు, దౌత్య ప్రముఖులు ఇతర అధికార అనధికార ముఖ్యులు వీడ్కోలు నిచ్చారు.

ప్రధాని శ్రీశాస్త్రి వెంట భార్య శ్రీమతి లలిత, విదేశాంగమంత్రి శ్రీ సర్దార్ స్వర్ణసింగ్, కార్యదర్శి శ్రీ యస్. కె. జా మరికొందరు అధికారులు కూడా వెళ్ళారు. ప్రస్తుతం బల్గేరియాలో నెలపుపై వున్న విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ వి. యస్. ఝా బెల్‌గ్రేడ్‌లో వీరిని కలుసుకుంటారు.

ఇండియా యుగోస్లావియాలమధ్య ఉత్తమస్థాయి మిత్రత్వ సంబంధాలు ఏర్పాటు కాగల ఈఅవకాశం కోసం కాలెదురు చూస్తున్నానని తన ఈపర్యటనవల్ల ఉభయదేశాలు సంబంధాలూ అతి సన్నిహితం ప్రయోజనకరము కాగలవనీ ప్రధాని శ్రీ శాస్త్రి బొంబాయి మీదుగా బెల్‌గ్రేడ్‌కు బైలుదేరుతూ విలేఖరులతో అన్నారు.

ఈనాడు ప్రపంచశాంతి ప్రధాన సమస్యఅనీ ఇందుకు అగ్రస్థానములో ఉన్న అంశం వీట్నాం అనీ కాగా కానూ పెనిరెంట్ టిటో వీట్నాం సమస్యపై చర్చలు జరుపడం తప్పదనీ శ్రీ శాస్త్రి తెలిపారు.

నిన్న లావోస్ ప్రధాని సౌవన్న ఫూమా శ్రీ శాస్త్రితో చర్చలు జరిపారు. ఆవిషయాన్ని ప్రస్తావించి శ్రీ శాస్త్రి వీట్నాం సమస్యా పరిష్కారానికి జెనీవా తరహా సమావేశాన్ని ఆయన సూచించినట్లు పేర్కొన్నారు.

లావోస్ అంతర్జాతీయ కమీషన్‌ను రద్దుచేయాలని ఈమధ్య చైనా ఒక లోక్కెను వెల్లడిచేసింది. దీని పై వ్యాఖ్యానిస్తూ శ్రీశాస్త్రి ఈకమీషన్ పని పూర్తి అయిందని తాను భావించడము లేదనీ అయినా ఇందుకు నిర్ణయమైనా గైకొనవలసినది జెనీవా సమావేశమేనని అన్నారు.

బొంబాయికి ప్రధాని శాస్త్రి రాక

బొంబాయి, జులై 27

యుగోస్లావియాకు నాల్గురోజుల అధికార పర్యటనపై వెళ్లుతూ నేడు ఢిల్లీనుండి ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి ఐ. ఎ. ఎఫ్. ప్రత్యేక విమానములో ఇక్కడికి వచ్చారు.

కైరాన్ హత్యకేసులో మరో అనుమానితుని అరెస్టు

న్యూఢిల్లీ, జులై 27

ఇండియా - పాకిస్తాన్ సరిహద్దుకు ఐదుమైళ్ళ సమీపంలో నేటి ఉదయము కైరాన్ హత్య కేసులో అనుమానింపబడుతున్న వరసింగుభోజి అనునతను అరెస్టు చేయబడినాడు.

ఈ కేసులోని మరో అనుమానితుడు బాసానింగు మరికొందరు పోలీసులు వెన్నాడటంలో పాకిస్తాన్ భూభాగంలో తప్పించుకొని పోయారు.

బెంగుళూరులో సంస్కృత విశ్వపరిషత్ సభలు

బొంబాయి, జులై 27

భారతీయ విద్యాభవన్ ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగే సంస్కృత విశ్వపరిషత్ 8వ సభలకు సెప్టెంబర్ 10వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవము చేస్తారు. ఈసభలకయి మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప రెయిర్వెన్‌గా ఆహ్వాన సంఘము యేర్పడినది. మూడు రోజుల పాటు సభలు జరుగుతవి.

కలకత్తాలో రెండు ట్రాంకర్లు దగ్ధం

కలకత్తా, జులై 27

ఉత్తర కలకత్తాలో ఈవేళ రెండు ట్రాముకార్లను తగులపెట్టారు దక్షిణ కలకత్తాలో నడుస్తున్న ఒక ట్రాం కారులోకి టపాకాయలు అంటించి విసరివేశారు.

ట్రాంకార్ల రేట్లు పెంచరాదని స్టూడెంట్ యూనియన్‌లు, వామపక్షాల వారు నిన్న ప్రారంభించిన ఉద్యమం నేడు కూడా కొనసాగించబడింది.

దక్షిణ కలకత్తా అల్లరి సంఘగ్రహముగా పల్గురు అరెస్టయ్యారు. ఉదయం సంఘటన విన్నుట ట్రాం కార్లన్నీ నిలిపివేయబడ్డాయి. నిన్న నిర్బంధి ఆందోళనవల్ల ట్రాంలు నిలిపివేయబడినాయి. నేడు తిరిగి అవిపడుతుంటే ట్రాంకుమీద పలుబిట్లు పెట్రోలారంపడి ప్రదర్శనలుచేసినట్లు కూడా పోలీసు వర్గాలవారు తెలుపుతున్నారు.

(నిన్నటి వివరాలు 8వ పేజీలో-సం॥)

ముగ్గురు కొత్త శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, జులై 27

నేడు రాష్ట్ర శాసనసభ సమావేశమైన వెంటనే నూతనముగా ఉపఎన్నికల్లో ఎన్నికైన ముగ్గురు సభ్యులు ప్రమాణాలు స్వీకరించారు. వారు:

శ్రీ శరణు రామస్వామిచౌదరి (వేమూరు), శ్రీ కల్లూరు సుబ్బారావు (హిందూపూరు), శ్రీ కొండా లక్ష్మణ్ (చినకొండూరు)

ముగ్గురూ కాంగ్రెసు సభ్యులే

.....

అక్రమ తూకాలు వాడినందుకు జరిమానా

హైదరాబాదు జులై 27

కృష్ణాజిల్లా, పెడనలోని మల్లేశ్వర్ చెక్ స్టయిల్స్ వారు అక్రమకొలతలు వాడినందుకుగాను మచిలీపట్నంలోని కొలతలు, తూకాలు ఇన్‌స్పెక్టరు కేసు నమోదుచేయగా, మచిలీపట్నం మునిసిఫ్ మెజిస్ట్రేటు కేసు విచారణ జరిపి వారికి రూ. 25 లు జరిమానా విధించారు.

కైరాన్ హత్య కేసు నిందితుల్లో మరో వ్యక్తి అరెస్టు

పాకిస్తాన్‌లోకి పారిపోతుండగా

అంబాలా, జులై 27

స్వర్గీయ ప్రతాపసింగ్ కైరాన్ హత్య కేసులో నిందితులయినవారిలో ఒకడగు నహర్ సింగ్ ఫౌజీ అనువ్యక్తిని నేటి తెల్లవారుజామున పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు.

అలోహార్ అనుచోటికి 40 మైళ్ళ దూరానగల రూప్‌నగర్ అను ప్రదేశం వద్ద అతడు ఇండియా సరిహద్దులుదాటి పాకిస్తాన్‌లో ప్రవేశించడానికి ప్రయత్నిస్తుండగా పంజాబ్ డిప్యూటీ ఐ. జి. పి. శ్రీ అశ్వినీకుమార్ నాయకత్వాన పంజాబ్ పోలీస్ బృందం నహర్ సింగ్ ఫౌజీని అరెస్టు చేసింది.

నహర్ సింగ్ ఫౌజీని నిన్న రాజస్థానులోని హనుమాన్‌దఢ్ నుండి తెన్నాడుతున్నారు. 40 గంటల పాటు ఈ తెన్నాడడం సాగింది.

గట్టి పోలీసు కాపలాలో నహర్ సింగ్ ఫౌజీని ఈ ఉదయం ఫిరోజ్‌పూర్ జైలుకు పంపారు.

.....

పాకిస్తాన్‌లో అమెరికా సర్వే ఉపసంహరణ

వాషింగ్‌టన్, జులై 27

పాకిస్తాన్ ప్రభుత్వం అభ్యంతరము తెలివినందున పాకిస్తాన్ ప్రణాళికా సంస్థ తన సర్వేను ఉపసంహరించుకొంటున్నట్లు స్టేట్ శాఖ ప్రతినిధి నేడిక్కడ వెల్లడించారు.

(ఈ వార్త కొలివిశేషాలు మూడో పేజీలో-సం॥)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎన్. అనంతరామన్ ఈనెల 24న కళాభవన్‌లో హంగరీ చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో శ్రీ ఎల్. ఎన్. గుప్త, శ్రీ ఎ. భగవాన్ దాస్‌లు గూడా కలరు.

కచ్ ఒప్పందం భారత దేశ ఆశయాలకు విజయం

పాకిస్తాన్ జరుపుతున్న అసత్యప్రచార ఖండన

న్యూఢిల్లీ, జులై 27

రాణ్ ఆఫ్ కచు విషయములో, జూన్ 30వ తేదీన కుదిరిన ఒప్పందం, పాకిస్తాన్ బలానికీ, వివేకానికీ విజయ చిహ్నమని పాకిస్తాన్ అసత్య ప్రచారాని సాగిస్తున్నది. పాకిస్తాను సమాచార మంత్రి మహబుద్దీన్ యీ విజయ సాధనకు ఫీలు మార్షల్ అయూబ్‌ఖాన్‌ను వేనోళ్ళ కొనియాడాడు.

సరిహద్దు వివాదం వున్నదని భారత దేశం తొలిసారిగా అంగీకరించినదనీ అంతేగాక పరిష్కరింపునకు అంగీకరిస్తామని సూత్రప్రాయంగా భారత దేశం ఒప్పుకున్నదనీ, పోరాట విరమణకు పాకిస్తాన్ పత్రికి చేసి, భారత సేనాన్ని అంగీకరింప చేసినదనీ పాకిస్తాన్ పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నది. ఈ వివాదం పూర్వాపరాల చరిత్ర, ఆ విషయాన్ని గురించి చేసుకున్న ఒప్పందాలూ చూస్తే, పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం సత్యానికి విరుద్ధమయినదని తెలిసి పోతుంది.

సుమారు 8,500 చదరపు మైళ్ళ ప్రాంతము వివాద గ్రస్తమయిన ప్రాంతమని భారతదేశం యెన్నడూ అంగీకరించలేదు ఉభయ దేశాలూ ఆ ప్రాంతంపై ప్రకటించిన హక్కులు ఒప్పందం ఫారములో పొందు పరచబడ్డాయి. 1949 నుంచీ ఉభయ ప్రభుత్వాలు పరస్పరం అందచేసుకున్న లేఖలలోనూ, 1960 జనవరిలో జరిగిన సమావేశములోనూ ఉభయులూ వెల్లడించిన హక్కులే యీ ఒప్పందంలో పున్నాయి. రాణ్‌లోని ఉత్తర అర్ధభాగం వివాదగ్రస్తమయినదని పాకిస్తాన్ మొదటిసు చీ చెపుతున్నది. ఈ హక్కును భారతదేశంతిరస్కరించి భూభాగంలో సరిహద్దును విడగొట్టుకొడమే మిగిలిపోయినదని చెప్పింది. జూన్ 30వ తేదీన చేసుకున్న ఒప్పందమువల్ల యీ పరిస్థితి యెంత మాత్రం మారదు, పైపెచ్చు ఆ హక్కు పురుద్ఘాటించ బడింది.

రాణ్ ఆఫ్ కచ్ ప్రాంతము పై తమకు సర్వ హక్కులున్నాయన్న భారతదేశ వాదములో ఎట్టి మార్పూ లేదు. అయితే పాకిస్తాన్ లేవదీసే సందేహాలను గురించి చర్చించడానికి భారతదేశం యెప్పుడూ సిద్ధంగానే వుంది. ఇటీవల జరిగిన ఈఒప్పందంవల్ల భారతదేశ హక్కులో యెట్టి మార్పు కలుగలేదు.

పరిష్కార తీర్పునకు భారతదేశము తొలిసారిగా యిప్పుడే అంగీకరించిన దనడం పచ్చి అబద్ధం. జూన్ 30 వ తేదీన కుదుర్చుకున్న ఒప్పందంలో పరిపరిష్కార ప్రస్తావన ఎక్కడాలేదు. ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా ఉభయ దేశాలూ అంగీకారానికి రాలేకపోతే, నిష్పాక్షికమైన ట్రిబ్యునల్‌కు యీ విషయాన్ని నివేదించాలని మాత్రము ఆ ఒప్పందంలో వుంది. ఈ షరతు లోగడ చేసుకున్న అన్ని ఒప్పందాలలోనూ వుంది. 1959 అక్టోబరులో, భారత, పాకిస్తాన్‌లు చేసుకున్న ఒప్పందంలో యీ షరతు ప్రత్యేకంగా చేర్చారు. 1959 అక్టోబరు 24న జారీ చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్న ప్రకారంగా. ట్రిబ్యునల్‌కు నివేదించే అవకాశం ఉభయ ప్రభుత్వాలకూ వున్నదని జూన్ 30నచేసుకున్న ఒప్పందంలో పేర్కొన్నారు. ఈపద్ధతి భారతదేశ వైఖరిలో ఆకస్మికంగా వచ్చిన మార్పుగా చిత్రించడంకంటె ఆత్మవంచనలేదు. భారత, పాకిస్తాన్ సరిహద్దులోని యితర ప్రాంతాలనుంచి పోరాటానికి స్వస్తి చెప్పడానికి భారతదేశం సంసిద్ధంగా వుండగా పాకిస్తాన్ మరో విధంగా చిత్రించడం అభూతకల్పన తప్ప మరేమీ కాదు కచ్‌లో పాకిస్తాన్ దురాక్రమణ జరపడంవల్ల, యితర సరిహద్దులలో దురాక్రమణ చర్యలు జరపడంవల్ల, మన సరిహద్దులలో సైనిక పోరాటం తప్పనిసరి అయింది. పాకిస్తాన్ దురాక్రమణ వైదొలగి, ముందుముందు దురాక్రమణ చర్యలకు పూనుకోకుండావుంటే మన జాతీయాశయాలు. మనజాతీయ విధానం, జాతీయ ప్రయోజనాలకూ విరుద్ధమైన ఈ సైనిక సంఘర్షణఅవసరమే లేదు.

నూనె ధరలు పెరుగుతున్నందుకు వ్యాపారస్తుల విచారం

ఇందుకు వనస్పతి పరిశ్రమ కారణమని శ్రీ కపాడియా ప్రత్యారోపణ

హైదరాబాద్, జులై 27

40 శాతము వరకు వేరుశనగపంట వ్యాపారస్తుల చేతుల్లో, ధనిక ఉత్పత్తిదారుల స్వాధీనములో ఉన్న మూలముగా నిల్వలలో ఎక్కువగా ఉండిపోయి, నూనెధరలు పెరిగిపోవడానికి అవకాశము ఏర్పడిందని వనస్పతి పరిశ్రమవారు కావిస్తున్న ఆరోపణలో నిజములేదని నేడు హైదరాబాదు నూనె-విత్తనాల వ్యాపారస్తులసంఘం అధ్యక్షులు శ్రీ టోకర్షీ లాల్జీ కపాడియా అన్నారు.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మద్రాసు రాష్ట్రాలు దేశములోకెల్లా వేరుశనగను అధికముగా పండిస్తున్నాయని 20 శాతంకంటే తక్కువగానే వ్యాపారస్తుల చేతుల్లో ఉందని, మిగతాభాగములో అధిక శాతము వనస్పతి పరిశ్రమ చేతులలోనే నిల్వగా ఉందని శ్రీ కపాడియా తమ ప్రకటనలో పేర్కొన్నారు.

వేరుశనగ కాయనే స్థానికముగా ప్రజలు అధికముగా వాడుక చేస్తున్నందున నిల్వలు ఎక్కువగా లేవని ఆయన అన్నారు. వనస్పతి పరిశ్రమలోని వ్యక్తులు ఈకాయను, నూనెను సరాసరిగా మరో వ్యక్తిపేరుమీదకొని నిల్వ చేస్తున్నందువల్లనే ధరలు పెరిగాయని ఆయన ఆరోపించారు.

నూనె ధరలు పెరిగి పోతున్నందుకు నూనె గింజల వ్యాపారస్తులు చింతిస్తున్నారనీ, ధరలు తగ్గించడానికి తాము ప్రభుత్వానికి హృదయ పూర్వకముగా తోడ్పడగలమని శ్రీ కపాడియా హామీ ఇచ్చారు.

.....

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, జులై 27

తణుకులోని ఆంధ్ర షుగర్ లిమిటెడ్ యాజమాన్యం వారికి, కార్మికులకు మధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి పంపించింది.

హైద్రాబాద్ తీర్మానసవరణకు శ్రీ మెహతా ప్రాతికూల్యం

అహ్మదాబాద్, జులై 27

రెండో దఫా కూడా కాంగ్రెస్ అధ్యక్షతకు ఒకేవ్యక్తిని ఎన్నుకోడానికి వీలుకల్పిస్తూ బెంగుళూరు ఎ. ఐ. సి. సి. కాలించిన హైద్రాబాద్ తీర్మాన సవరణను తాను వ్యక్తిగతంగా ఆమోదించడం లేదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా అన్నారు.

శ్రీ మెహతా నేడు బెంగుళూరు నుండి తిరిగి వచ్చారు.

స్వర్గీయ ప్రధాని శ్రీ నెహ్రూ సూచనపై హైదరాబాద్ తీర్మానము ఏకగ్రీవంగా అప్పట్లో ఆమోదించబడినది. ఆ తీర్మానం మరికొంత కాలము అమల్లోఉండవలసింది అని శ్రీ మెహతా నెహ్రూ చనిపోయిన వెంటనే ఆయన నిర్ణయాలన్నీ తారుమారు చేయబడడం కాగుండదన్న సూచన చేశారు.

మరి మీరు ఎ.ఐ.సి.సి.లో తీర్మానాన్ని ఎందుకు వ్యతిరేకించ లేదని ఒక విలేఖరి ప్రశ్నించగా ప్రతివారూ అభిప్రాయాలు వెల్లడించేందుకు అవకాశం లభించడం కష్టమనీ అయినా ఎవరి అభిప్రాయాలేమిటో ఎల్లరూ ఎరిగిన వారేనని శ్రీ మెహతా అన్నారు.

శ్రీ కామరాజ్‌ను తిరిగి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకొనే ప్రతిపాదనను మీరు బలపరుస్తారా అన్న మరో ప్రశ్నకు శ్రీ బల్వంతరాయ్ మెహతా జవాబిస్తూ అటువంటి ప్రతిపాదన విషయము తనకేమీ తెలియదనీ ఇంకా నిర్ణయింపబడని అంశం మీద తానేమీ చెప్పలేననీ అన్నారు.

శ్రీ కామరాజ్ నాయకత్వం

పార్లమెంటు సభ్యులు శ్రీ రఘునాథరెడ్డి ప్రకటన

హైదరాబాదు, జులై 27

రెండవసారి శ్రీ కామరాజ్‌ను అధ్యక్షులుగా ఎన్నుకొన నిశ్చయించిన కాంగ్రెసు కార్యవర్గ చర్యను హర్షిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఒక ప్రకటన రాశారు. ఆవసరాన్నిబట్టి కాంగ్రెస్ రాజ్యాంగ మేనవరించబడుతున్నపుడు, కాంగ్రెసు పాతతీర్మానాన్ని పట్టుకవేళ్ళాడడములో అర్థము లేదన్నారు. నెహ్రూ మరణానంతరం జాతికి మార్గదర్శకులుగా వ్యవహరిస్తున్న శ్రీ కామరాజ్ ఎన్నిక సమంజసమైనదని, దేశములో ప్రజాస్వామిక సోషలిస్టు పునాదులు స్థిరపడేవరకూ వారు జాతికి నాయకత్వం వహించాలని శ్రీ రెడ్డి అన్నారు.

న్యాయస్థానాల పునర్నిర్మాణ పథకం

ఆహ్వానింపదగిన చర్య అని హైకోర్టు న్యాయమూర్తుల హర్షం

హైదరాబాద్, జులై 27

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనిఆంధ్ర ప్రాంతంలో న్యాయస్థానాల పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పథకాన్ని రాష్ట్రహైకోర్టు బలపరిచింది.

ఈ పథకం ప్రకారం ఆంధ్రప్రాంతములోఉంటున్న జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ల కోర్టులు రద్దయి తెలంగాణాలోవలె ప్రతి తాలూకాకు ఒక మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టు ఏర్పాటు చేయబడుతుంది.

నిన్న హైకోర్టు న్యాయమూర్తుల సమావేశం జరిగింది. ఈపథకం పరిశీలించబడి ఆహ్వానింపదగిన చర్యగా హర్షం వెల్లడించారు ఇందువల్ల రాష్ట్రమంతటా ఒకే తరహా న్యాయ విభాగవ్యవస్థ ఏర్పడగలదనీన్యాయం ప్రజలకు మరింత అందుబాటులో ఉండగలదనీ హైకోర్టు న్యాయమూర్తులు భావించారు.

ఎ.ఐ.ఆర్‌ను కార్పొరేషన్‌గా రూపొందించే ఆలోచనలేదు

కేంద్రసమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

హైదరాబాదు, జులై 27

విదేశాలకై చేసే రేడియో బ్రాడ్‌కాస్టులకై శక్తివంతమైన ప్రసారకవ్యవస్థను నెలకొల్పడానికి ఆర్థికలోపమే ప్రధాన అవరోధంగా ఉన్నందని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగు శాఖమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు. కేంద్ర సమాచార ప్రసార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి రెండు రోజులమకాంపై నేటి రాత్రి బెంగుళూరునుండి ఇక్కడికివచ్చారు.

బేగంపేట విమానాశ్రయములో అధిక సంఖ్యాకులు వీరికి స్వాగతము చెప్పి పుష్పమాలలువేశారు. స్వాగతం చెప్పినవారిలో ముఖ్యమంత్రి మంత్రిమండలి ఇతర సభ్యులు శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డి, మేయర్ శ్రీ శ్యామ్‌రావు కలరు.

శ్రీమతి గాంధి గవర్నర్ అతిథిగా రాజ్‌భవన్‌లో మకాం చేశారు.

ఇక్కడ విలేఖరులతోమాట్లాడుతూ వెయ్యికిలోవాట్లమీడియంవేవ్ ట్రాన్స్‌మీటర్లు రెండు 250 కిలోవాట్ల షార్టు వేవ్ ట్రాన్స్‌మీటర్లు రెండు ఏర్పాటు చేయడానికి మంజూరీ లభించినదని ఒక వెయ్యికిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ సెట్టును రష్యా సరఫరా చేయగలదని శ్రీమతిగాంధి తెలిపారు.

ఎ.ఐ.ఆర్.ను స్వయంపరిపాలనా ప్రతిపత్తిగల కార్పొరేషన్‌గా చేయడంజరుగదని టెలివిజన్‌కై ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలనే ఆలోచన కలదని నాల్గవప్రణాళికలో కేటాయించేధనాన్నిబట్టి టెలివిజన్ విస్తరణ ఆధారపడి వుంటుందని విద్యాప్రచార సాధనగా టెలివిజన్ ఉపయోగించబడుతుందని ముమ్ముందు వ్యవసాయము కుటుంబనియంత్రణ కార్యక్రమాలకు అవకాశంఇవ్వబడుతుందని శ్రీమతి గాంధి ఒకప్రశ్నకు సమాధానము చెప్పారు.

ఆహార మండలాలకు శ్రీ మురార్జి ప్రాతికూల్యం

బెంగుళూరు, జులై 27

శ్రీ మురార్జి దేశాయి ఆహార ధాన్యాల విషయంలో మండలాలపద్ధతి నవలంబించడ వల్ల దేశంలో ధాన్యంధరలలో విపరీతమైన హెచ్చుతగ్గులు కన్పిస్తున్నాయని, ఈ పద్ధతి రద్దు చేయడం శ్రేయోదాయకమనీ తన అభిప్రాయం వెల్లడించారు.

ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తలతో ముచ్చటిస్తూ దేశమంతటిని ఒక యూనిటుగా పరిగణిస్తూ ఆహారధాన్యాలను దేశంలోని అన్ని ప్రాంతాలకు సమానముగా పంచిపెట్టగల పద్ధతినొకదానిని ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈరోజున దేశములో ఆహారసమస్య ఇంత తీవ్ర పరిణామము పొందిందంటే దీనికి కారణము దేశములో ఆహార ధాన్యముల లేమికాదు, కాని వాటిని దేశమంతటా పంపిణీచేయుటలో ఏర్పడిన లోపమని ఆయన ఉద్ఘాటించారు.

ఇండియా- పాకిస్తాన్ విదేశాంగ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జులై 27

కచ్ పోరాట విరమణ ఒప్పందాన్ని అనుసరించి ఉభయ దేశాల విదేశాంగమంత్రులు ఆగస్టు 20వ తేదీన సమావేశం కావాలని భారత ప్రభుత్వం పాకిస్తానుకు సూచించింది.

పాకిస్తాన్ యింతకు క్రితం ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు ఆగస్టు 16న సమావేశం కావాలని కోరినది.

వీట్నాంకు ఫిలిప్పీన్స్ గెరిల్లా దళం

అమెరికాకు సాయంరావడానికి సంసిద్ధత

న్యూయార్క్, జులై 27

ఉన్నతస్థాయి శిక్షణ పొందిన గెరిల్లా దళాల్ని దక్షిణ వీట్నాంలో అమెరికా దళాలకు సాయంగా పంపడానికి ఫిలిప్పీన్స్ సంసిద్ధంగావేఉన్నట్లు ఫిలిప్పీన్స్ ప్రతినిధులసభ కాంగ్రెసుకు సభాపతి సనిపడాకా. పెండాటున్ గత రాత్రి ఇక్కడ ప్రకటించాడు.

ఆయన టోకియో మీదుగా స్వదేశానికి బైలుదేరుతూ కెనెడీ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ వీట్నాంలో సేవచేయడానికి 50 వేల మంది సైనికులు, ఇతర నిపుణులు ఫిలిప్పీన్స్‌లో సిద్ధంగా ఉన్నారనిచెప్పాడు

రాష్ట్రానికి సిమెంటుకోటా హెచ్చింపు ప్రయత్నం

హైదరాబాదు, జులై 27

ఆంధ్రప్రదేశ్‌కు సిమెంటుకోటా హెచ్చింపువిషయమై కేంద్రప్రభుత్వముతో వచ్చేనెల సంప్రదింపులు జరుగుతాయని మనరాష్ట్రానికి సిమెంటు కోటా హెచ్చింపబడవచ్చని కంట్రోలు సరుకులకై రెక్టర్ అల్లాయార్‌ఖాన్ తెలిపారు. గడచిన రెండునెలలనుండి సిమెంటు తదితరపరిశ్రమలపై విధించబడిన విద్యుచ్ఛక్తి కోత ఉపసంహరింపబడినదని విద్యుచ్ఛక్తి పూర్వంవలె సరఫరాచేయబడుతున్నదని వీరన్నారు.

మూడునెలలకు 2లక్షల టన్నుల చొప్పున సిమెంటును సరఫరాచేయాలని ఇప్పుడు మనరాష్ట్రానికి మూడు నెలలకు 1.2 లక్షలటన్నులు మాత్రమే సరఫరా చేయబడుతున్నదని అల్లాయార్‌ఖాన్ తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రోజుకు 2 వేల టన్నులచొప్పున అరువుగా కొన్ని నెలలు ఇవ్వబడినదని ఇప్పుడు ఆ సిమెంటు తిరిగి ఇవ్వబడుతుందని డైరెక్టర్ సూచించారు.

సెంట్రల్ రైల్వే టెండరు నోటీసు

8 ఆగస్టు 1965 మంగళవారం పగలు ఒంటి గంటలోగా ఈ దిగువ పనులకై పర్సంటేజి ప్రాతిపదికపై నిర్ణీత ఫారములపై సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

పని పేరు	చెల్లించవలసిన డిపాజిట్ అందాజా విలువ	సెక్యూరిటీ డిపాజిట్	ఎర్నెస్టు మనీ	మొత్తం డిపాజిట్
1. మౌలాలీవద్ద కొత్త ట్రాన్స్‌షిప్ యార్డు ప్రాజెక్టు పని సందర్భంగాఅదనపు ట్రాన్స్‌షిప్‌మెంట్ ప్లాటు ఫారం-లీప్యాకింగ్ ప్లాటు ఫారం నిర్మాణం.	1,71,000/-	855/-	8420/-	4275/-

రు. 2 విలువచేసే టెండరు ఫారములు మరియు మిగతా వివరాలు డివిజనల్ సూపరింటెండెంటు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి పొందవచ్చును.

లివ వారం

ఎస్. వి. ఫిలిమ్స్ వారి:

ఏక్ సాల్ పహిలే

దర్శకత్వం:
ధరంకుమార్.

సంగీతం:
సి. అర్జున్.

రాయల్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
మరియు అప్సర
వరంగల్ - ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

17వ సంయుక్త వారం

డా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, వి. సరోజాదేవి, గిరిజ, రాజశ్రీ, శాంతారావు, పద్మనాభం.

రాహత్ - ముషీరాబాద్
ఆటలు: 6-00, 9-30

సత్యటాకీస్
బోలారంరోడ్, అల్వాల్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు రామా సుందర్
వరంగల్ ఖమ్మంమెట్

నేడే చూడండి:
అన్నపూర్ణావారి అత్యుత్తమ
పౌరాణిక చిత్రం:

తోడుకోడళ్ళు

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు
నిర్మాణం:
డి. మధుసూధనరావు B.A.

డా॥ ఎ. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, రేలంగి, పద్మిని, రాజసులోచన, సూర్యకాంతం.

ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
—నవయుగ.

అఖిలభారత ఆర్.యం.యస్. సిబ్బంది యూనియన్ ఎన్నికలు

హైదరాబాద్, జులై 27

అఖిలభారత ఆర్.యం.యస్. సిబ్బంది యూనియన్ శాఖవారి వార్షికోత్సవ సమావేశం ఈనెల 17వతేదీన జరుపబడింది.

ఈ కింద నుదహరింపబడ్డవారు 1965-66సంవత్సరమునకు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు:

శ్రీయుతులు కె.జి. ఉన్ని అధ్యక్షుడు, షేక్‌మహమ్మూద్ ఉపాధ్యక్షుడు, సి. పార్థస్వామి కార్యదర్శి, యం.ఎ రహీం సహాయ కార్యదర్శి, మోమిన్‌ఖాన్ కోశాధిపతి, రంజాన్ అలి సహాయకోశాధిపతి, గులామ్‌నబి సర్కిల్ కౌన్సిలర్, మహమ్మద్ నిజాముద్దీన్ అర్గనైజింగు కార్యదర్శి, కె.ఎ. కరీం ఆడిటర్, యం.ఎ. ఘని, మహమ్మద్ నాజిరుద్దీన్, సయద్ ఇస్మాయిల్, షేక్‌దావూద్ కార్యనిర్వాహక సభ్యులు.

....×

గీకురాజు అనారోగ్యం

పర్భన్స్, జులై 27

గీకురాజు కాన్‌స్టైన్ లైన్‌కు తీవ్రమైన గ్యాస్ట్రోఎంటెరిటిస్ వ్యాధి సోకినట్లు గతరాత్రి ప్రకటన వెల్వడింది.

చాంద్ర విశ్వావసు సం॥
ఆషాఢ బహుళ అమావాస్య సా 5-15
పు పుష్యమి రా 12-53
ఉ వ 10-55 మొ; 12-19 వరకు
తిథి 30+1 ద్వయం
(సాయాహ్నపక్షి)
[శాలివాహన శకము: 6-5-1887]
28-7-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 జులై 1965 బుధవారం

గవర్నర్ ప్రసంగం

—o—

మొన్న, జూలై 6వ తేదీ నాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాన్ని రాష్ట్రగవర్నర్ శ్రీపట్టంథాను పిళ్లై ప్రారంభించినారు. రాష్ట్ర శాసనసభ, శాసన మండలి సంయుక్త సమావేశములో మాట్లాడుచు గవర్నర్ శ్రీ పట్టంథాను పిళ్లై ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలోను సర్వతోముఖముగా నిర్వహించుచున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరముగా ఉల్లేఖించినారు. నేటి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సాంఘిక పరిస్థితిని. పారిశ్రామిక వ్యావసాయిక తదితర రంగాలయందు, మన రాష్ట్రము అమలు జరుపుచున్న అభివృద్ధి పథకాల పురోగతిని, ఫలితాలను తమ ప్రసంగములో స్పష్టముగా ప్రతిబింబించినందుకు గవర్నర్ శ్రీ థాను పిళ్లెను అభినందించవలసియున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము తలపెట్టిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను విశదపరచడమే గాక మన రాష్ట్రపు నాలుగవ పంచవర్ష ప్రణాళిక కు సంబంధించిన ప్రధానమైన అంశాలను గూడ గవర్నర్ స్థూలముగా ప్రస్తావించినారు.

ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభించుచు గవర్నర్ ప్రకటించినట్లు ఓపికతో, అకుంఠితమైన పట్టుదలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పారిశ్రామిక ప్రగతి పథములో పయనాన్ని ప్రారంభించినది. గవర్నర్ తమ ప్రారంభోపన్యాసములో తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పురోభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి సూచకముగా యిటీవలనే రాష్ట్రములో మూడు నాలుగు ముఖ్యమైన పారిశ్రామిక పథకాలకు అంకురార్పణ జరిగినది. ఆంగ్లో-అమెరికన్ ప్రవీణుల పరిశీలకుల బృందము అయిదవ ఉక్కుకర్మాగారానికి విశాఖపట్టణాన్ని అనువైన స్థలముగా యెంపిక చేయడము శుభసూచకము; అయిదవ ఉక్కుకర్మాగారము విశాఖపట్టణములోనే స్థాపితము కాగలదను గాఢమైన ఆశాభావాన్ని గవర్నర్ తమ ప్రసంగములో వ్యక్తముచేసినారు. అయితే ఈ విషయములో తిరిగి కొన్ని సందేహాలు తలయెత్తుచున్నట్లు, యేవో అడ్డంకులు కల్పితమగుచున్నట్లు వార్తలువచ్చుచున్నవి. విశాఖపట్టణములోనే అయిదవ ఉక్కుకర్మాగారాన్ని స్థాపించడానికి మన రాష్ట్ర ప్రభుత్వము చివరివరకు గట్టి ప్రయత్నము చేయగలదని మేము విశ్వసించుచున్నాము. కొత్తగూడెంలోను, రామగుండంలోను నిర్మితము కానున్న విద్యుదుత్పాదక కేంద్రాలు, మొన్న మొన్ననే శంకుస్థాపన జరిగిన దక్షిణ మధ్య రైల్వే మండలం మన రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి అపరిమితముగా దోహదము చేయగలవు; యీ పథకాలకు సత్వరముగా రూపకల్పనజరుగవలసియున్నది.

మన రాష్ట్ర చతుర్థ ప్రణాళికలో పారిశ్రామిక రంగానికి కొంచెము యెక్కువ ప్రాధాన్యము లభించినదని గవర్నర్ తెలిపినారు. గవర్నర్ అభిప్రాయపడినట్లు పరిశ్రమలకు కొంచెము అధికముగా ప్రాధాన్యము దొరికినప్పటికిని వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యత తగ్గలేదు. నాలుగవ ప్రణాళిక కొరకు ప్రజలు మరికొంత పన్నులభారాన్ని మోయడానికి సిద్ధము కావలసియుండును. గవర్నర్ తమ ప్రసంగములో తెలిపిన వివరాల ప్రకారము మన రాష్ట్రములో ఆహార ధాన్యాల ఉత్పత్తి సంతృప్తికరముగా పెరిగినది. అందువలన ప్రభుత్వము సమర్థవంతముగా వ్యవహరించినచో ఆహార ధాన్యాలకొరత ఉండవలసిన అగత్యములేదు. పంచాయత్‌లు ప్రారంభించెడి మంచినీటి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తము ఆర్థిక సహాయాన్ని చేయడానికి నిర్ణయించడము ప్రశంసనీయము; యిందువలన మన గ్రామాలయందు ఆరోగ్యకరమైన మంచినీటి సౌకర్యాలు యేర్పడడానికి అవకాశము కలుగుచున్నది. రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టొరేటు నుండి కళాశాలలు, పరీక్షలు, గ్రంథాలయాలకు సంబంధించిన విభాగాన్ని వేరుచేసి మరొక కొత్త విభాగాన్ని యేర్పాటు చేయవలెనని రాష్ట్రప్రభుత్వము ఉద్దేశించుచున్నది; యిందుకు సంబంధించిన ప్రతిపాదన గవర్నరు ప్రసంగములో వెల్లడి చేయబడినది; యీచర్యవలన పరిపాలనా సామర్థ్యము పెరిగి విద్యాశాఖ వ్యవహారాలు సక్రమముగా నిర్వహింపబడినచో యిందుకు అభ్యంతరము చెప్పవలసిన అవసరములేదు. గవర్నరు తమ ప్రసంగములో ప్రస్తావించిన మరొక ముఖ్యమైన అంశము ప్రాంతీయ అసమానతలకు సంబంధించినది; కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి గట్టిగా ప్రయత్నించగలవని ఆశించుచున్నాము.

—

అమెరికాలో నేరాల పెరుగుదల

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ హెచ్చరిక

వాషింగ్టన్, జులై 27

దేశంలో పెరుగుతున్న నేరాలపై "యుద్ధాన్ని" ప్రకటించాలని, వీటిని అదుపులో పెట్టడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అమెరికా అధ్యక్షులు జాన్సన్ ప్రకటించారు.

"దేశంలో చెలరేగిన హింసాకాండను అరికట్టాలి; నివారిక అస్థిరపర్చాన్ని దారితీస్తున్న నేరాలను అదుపులో పెట్టాలి" అని అధ్యక్షులు మొన్న రాత్రి ప్రకటించారు.

కాలంతీరిన అపరాధ పరిశోధక పద్ధతులను వదలి, నేరస్తుల పట్టుకొనుటకు అధునాతనపద్ధతుల రూపొందించవలసిన అవసరంకలిగిందనివీరు హెచ్చరించారు.

అధ్యక్షుడు జాన్సన్ సూచించినటువంటి యంత్రాంగాన్ని రూపొందించినట్లు, అదేరోజు, అమెరికా అపరాధ పరిశోధకసంస్థ డైరెక్టరు హెచ్‌డార్ హూవర్ ప్రకటించారు. దేశ జనాభా పెరుగుదలను, నేరాల పెరుగుదల తలదన్నిందని వీరన్నారు.

ఆహార పదార్థాల కల్తీ అమానుషమైన నేరం

మినహాయింపులు లేకుండా కఠిన శిక్షలు విధించాలని కేంద్ర ఉపమంత్రి శ్రీ నాస్కర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 27

ఆహార పదార్థాలలో జరుగుతున్న కల్తీని నిరోధించడానికి పటిష్టమైన తీవ్ర చర్యలు తీసుకోవలసిన అవసరముందని కేంద్ర డిప్యూటీ ఆరోగ్య మంత్రి శ్రీ వి. యస్. నాస్కర్ విజ్ఞప్తి చేశారు.

ఆహార పదార్థాల నాణ్యాన్ని కాపాడడానికి ఉద్దేశిస్తూ కేంద్రము నియమించిన కమిటీయొక్క పదకొండవ సమావేశంలో నేడు శ్రీనాస్కరు ప్రసంగించారు. ప్రజల దైనందిన అవసరాలకు ఉపయోగపడే ఆహార ధాన్యాలలో, పదార్థాలలో కల్తీ జరపడము అమానుషమైన నేరమని, ఆ నేరానికి విధించాల్సిన శిక్షకు నడలింపులు ఉండ కూడదనీ ఆయన ఉద్ఘాటించారు.

మూడు రోజులపాటు జరిగే యీ కమిటీ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుండి ప్రజారోగ్యశాఖలకు, ఆహార తయారీ, సరఫరా సంస్థలకు చెందిన 80 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కల్తీ చేసిన వారిని కఠినముగా శిక్షించడానికి చట్టము సవరించబడిందని, మొదటి సారిగా కల్తీ నేరములో పట్టుబడిన వారికి 6 మాసాలు తక్కువ కాకుండా జైలుశిక్ష విధించాలని నిర్ణయించబడిందని, కాని కల్తీ నేరాలను సంతృప్తికరముగా పరిష్కరించడము లేదని శ్రీ నాస్కర్ అసంతృప్తి వెలిబుచ్చారు.

ఆహార పదార్థాల నాణ్యతను కాపాడి-ఒక స్థాయి నిర్ణయించడానికి ఆచరణ యోగ్యమయిన సూచనలు కమిటీ చేయాలని, సూచనలు నిష్ధాంతరీత్యా కాకుండా ఆచరణకు తగిన విధంగా వుండాలని శ్రీ నాస్కర్ నొక్కివెప్పారు.

ఆహార పదార్థాల కల్తీ నిరోధానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దృఢపర్చాలనే అంశంతోపాటు కాకాహార ప్రాటీనులతో కూడుకున్న శిశు ఆహారాన్ని ఏకాణ్యతలో ఉత్పత్తి చేయాలో అనే అంశంపై కూడా కమిటి చర్చించనున్నది.

....—

విధి విధానం

హైదరాబాద్, జులై 27

పశ్చిమ గోదావరి ఎం. ఎల్. సి. శ్రీమతి డి. లక్ష్మీబాయమ్మ ఈవేళ శాసన మండలి సమావేశంలో ప్రసంగిస్తూ జూన్ 16న సాయంత్రం 5గంటలకు శాసన సున్నిపాల్టీల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్యను కలువడానికి అనుమతిపొంది వేచిఉన్నాననీ తీరా శాసన ఆ సమయానికి ఆయన మృతకళేబరాన్ని చూడడానికి వెళ్ళవలసి వచ్చిందనీ ప్రస్తావించారు. ఆమె సంతాప తీర్మానంపై మాట్లాడుతూ ఈ విషయం పేర్కొన్నారు.

గోవా ఎన్నికలకు శ్రీకాకోడ్కర్ అసమ్మతి

బెంగుళూరు, జులై 27

గోవా భవిష్యత్తును నిర్ణయించడానికి కొత్త ఎన్నికలు జరుపాలన్న ప్రతిపాదన తనకు సమ్మతం కాదని గోవా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ కాకుడ్కర్ నేడిక్కడ తెలిపారు.

ఎన్నికలకు మౌలికమైన ప్రాతికూల్యమేమీలేదని నిన్న ప్రధాని శ్రీ శాస్త్రి ఢిల్లీలో కామించిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ కాకోడ్కర్ కానూ గోవా కాంగ్రెసూకూడా నెహ్రూ నిర్ణయించిన మేరకు, 1964 ఏప్రిల్‌లో కేంద్ర పార్లమెంటరీలోర్డు ప్రదర్శించిన మేరకు గోవా సమస్యను పరిష్కరించాలనే తత్తరాదన్న అభిప్రాయాన్నే కలిగి ఉన్నట్లు తెలిపారు. ఇప్పుడే నిర్ణయం గైకొనవలసిన పరిస్థితులేమీ ఏర్పడలేదని కూడా ఆయన అన్నారు. గోవాలో లభించే నిదర్శనాలు కూడా ఈ అభిప్రాయాన్నే బలపరుస్తాయని శ్రీ కాకోడ్కర్ పేర్కొన్నారు.

ఒకవేళ గోవాలో ఏదైనా అభిప్రాయం ప్రబలి ఉన్నదంటే అది పొరుగురాష్ట్రాలతో విలీనీకరణకు విరుద్ధమైన అభిప్రాయమేనని కూడా శ్రీ కాకోడ్కర్ అన్నారు.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశం అనంతరము కూడా గోవా విషయమై సందిగ్ధాభిప్రాయాలుండడము దురదృష్టకరమని శ్రీ కాకోడ్కర్ వ్యాఖ్యానించారు.

....—

బస్సునదిలోకూలి 50మందిమృతి

లిస్బన్, జులై 27

అంగోలాలోని సోవా లిస్బోవాకు 140 కిలోమీటర్ల దూరాన బులుపో నదిపైగల వంతెనపై నుండి నదిలోకి ఒక ప్రయాణికుల బస్సు కూలిపడిన ప్రమాదములో 50 మంది చనిపోయారు.

లాభంలో వాటాఇస్తూ రైతు వద్దనే ధాన్యం కొనుగోలు

ప్రయోగాత్మకచర్యగా జరగాలని భారత ఆహార సంస్థ సూచన

హైదరాబాద్, జులై 27

కమ్యుత్తమ పంటుగా ఆహార ధాన్యాల కొనుగోలుచేయుమని కేంద్ర ప్రభుత్వంకానీ రాష్ట్ర ప్రభుత్వంగానీ కోరిన, అందుకు అనుసరించదగిన పద్ధతులను ఇవట జరుగుతున్న భారత ఆహార సంస్థ సమావేశంలో రూపొందించబడినదని ఈ సంస్థ అధ్యక్షులు శ్రీ టి. ఎ. పాయ్ తెల్లడించారు. త్వరలో ఢిల్లీలోజరుగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఈవిషయమై అంతిమ నిర్ణయం తీసికొనబడుతుందన్నారు

ఆహార సంస్థ తొలుత తెలంగాణ, మధ్యప్రదేశ్, మైసూరు, కేరళ, మదరాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నియ్యం కొంటుంది; తర్వాత మధ్యప్రదేశ్‌లోనూ పంజాబులోనూ గోధుమలు కొంటుంది. కేంద్ర ప్రభుత్వ భాషాకింద సమారు ఇరవై లక్షల టన్నులు, రాష్ట్ర ప్రభుత్వాల భాషాకింద పదిహేను లక్షల టన్నులు నియ్యం కొనవలసిఉంటుందని అంచనా వేయబడుతున్నది. ఇంత నియ్యాన్ని సేకరించుటకు 250 కోట్ల రూపాయలు ఖర్చౌతుందని, ధాన్య సేకరణలో వస్తు రూపం వ్యాపార రంగంలో ఉన్న వారి సహకారాన్ని కాము తీసుకుంటామని అవసరమైనచోట్ల మాత్రమే కాము ఒక్కరమే కొనుగోలు చేస్తామని శ్రీ పాయ్ వివరించారు.

మద్రాసు, ఒరిస్సాలో పంట జిల్లాల చొప్పున నిర్ణయించి, ఆజిల్లాలలోని రైతులవద్ద నేరుగా ధాన్యము కొనటానికి పూనుకొనవలెనని, యిది ప్రయోగాత్మకచర్యగాజరగాలనిసమావేశాలలో చర్చించబడిందని చెబుతూ, శ్రీ పాయ్ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదించినమీదట, ఈ నిర్ణయం కార్యరూపం దాల్చుతుందని వివరించారు.

ప్రయోగాత్మక చర్యగా మరొక పథకాన్ని అమలుజరపాలని ప్రయత్నిస్తున్నామని, ఆ చర్యను ఆహార సంస్థ అధ్యక్షులు ఇలా వివరించారు: మైసూరులోని కూర్గు జిల్లాలోని రయితుల వద్ద, కనీస ధరలకు ధాన్యాన్ని కొంటారు. దాన్ని మిల్లుకు పంపి, ఆ నియ్యాన్ని అమ్మి, అమ్మగావచ్చిన లాభంలో కొంత భాగాన్ని రైతులకు బోనసుగా చెల్లించుతారు.

ఈ పథకాన్ని గూర్చి మైసూరు రాష్ట్ర ఆహార మంత్రితోనూ, కూర్గు జిల్లాల సహకారసంస్థలతోనూ చర్చిస్తామని శ్రీ పాయ్ తెల్లడించారు.

....—

అయినోలు గ్రామంలో సామాజిక సమాచార కేంద్రం

అచ్చంపేట, జులై 27

అచ్చంపేట సమితి అధ్యక్షులు శ్రీ ఎం. గోపాలరెడ్డి అయినోలు గ్రామములో సామాజిక సమాచార కేంద్రమునకు ఈనెల 19న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో శ్రీ సి. రాధాకృష్ణమూర్తి (బి.డి.ఓ) శ్రీ కె. దశరథం (ఎస్.ఇ.ఓ) శ్రీ ఎన్. సరసింహారెడ్డి (ఇ.ఓ) ప్రసంగించారు. గ్రామప్రముఖులను ద్దేశిస్తూ ఈ గ్రామ పంచాయితీ పంచాయతీ పోటీలలో ఉత్తమ పంచాయతీగా ఎన్నుకొనబడుటకు ప్రతి పౌరుడు పాటుపడ వలయునని వక్కాణించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమము పురస్కరించుకొని ఈ సంవత్సరము అయినోలు గ్రామంలో రు. 250 విరాళములు సేకరించబడ్డాయి.

పొందడం ఆనందదాయకము

వీరిప్రాపునకు వీరి జీవితంలోముఖ్య వారకులు ముగ్గురు: 1. వీరి పెద్దఅన్న శ్రీ. శే. వెంకటరెడ్డిగారు. 2. శ్రీ. శే. ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు. 3. వీరికి సన్నిహిత మిత్రుడైన శ్రీ సంజీవరెడ్డిగారు.

వారిని గురించి వారి మాటల్లోనే ఇట్లా చెప్పాలి. "ఎవరినీ నొప్పించరాదనే నా అభిమతం. ఎదుటి వారి భావాన్ని దృష్ట్యాధాన్ని అర్థం చేసుకోవాలనే నా తాపత్రయం. సమస్యా పరిష్కారంలో రాజీమార్గంగా పోవాలనేది నా విశ్వాసం. రాజకీయ భేదాలున్నప్పటికీ. వ్యక్తిగత స్నేహ సంబంధాలు పెమ్మువారాదని నా అభిప్రాయము, మితభాషణ, కృతనిశ్చయం ఇవే విధి నిర్వహణలో నాకు గీటురాళ్ళు."

ప్రియమిత్రులు శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు 55 సంవత్సరాలు నుండుకొని, 56 సంవత్సరంలో అడుగుపెట్టే పుట్టిన పండుగ రోజున, ఆయనపూర్ణాయువు కలిగి, ప్రజాసేవ, దేశసేవ చేయతగినంత శక్తి భగవంతు డివ్వాలని, అఖిల ఆంధ్రావని ఆశాంక్షించే శుభ సమయంలో, వారికి నా అభినందనలు, అభిర్వచనములు ప్రేమ పూర్వకముగ అందజేస్తున్నాను.

-శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

పోతన భాగవత ప్రశస్తి

"రంజని" సాహిత్య సదస్సులో డా॥ అవధాని ప్రసంగం

(మా విలేఖరి)

హైదరాబాద్, జులై 27

గాలి, వెలుతురుచొరని ఇల్లు ఉండనట్లే తెలుగుదేశంలో భాగవతము లేని ఇల్లు ఉండనంతగా శ్రీమదాంధ్ర మహాభాగవతం ప్రజాదరణచూరగొన్న రసవత్తరభక్తి కావ్యమని భాగవత ప్రశస్తిని వివరిస్తూ ఉస్మానియా తెలుగు శాఖాధ్యక్షులు డా॥ దివాకర్ల వేంకటావధాని పేర్కొన్నారు.

నిన్న సాయంత్రము అకౌంటెంట్ జనరల్ కార్యాలయము నిర్మించి సాహిత్యసంఘం "రంజని" ఆధ్వర్యాన ఏర్పాటైన సాహితీసదస్సులో మాట్లాడుతూ డా॥ అవధాని మూలం కన్న మధురంగా, భక్తితన్మయుడై బమ్మెర పోతన భాగవతాన్నిరచించారన్నారు. మన ప్రాచీన గ్రంథాల్లో స్త్రీవర్ణనమే గాని పురుష వర్ణనం సహజత్వ అని చెబుతూ డా॥ దివాకర్ల బమ్మెరపోతన భాగవతంలో అధికంగా కృష్ణవర్ణన లేని దానికొక అలౌకికపరమత్వాన్ని ప్రసాదించారన్నారు. లాక్షణికులు శబ్దాలంకారాన్ని అధమశ్రేణి అలంకారంగా పేర్కొన్నప్పటికీ తన అత్యుత్తమ శిల్పభావ ప్రౌఢిమతో పద్యాన్ని శబ్దాలంకారయుతంగా నడిపి కూడా పోతన్న రసభంగానికెక్కడా తావీయలేదని ఆయన తెలిపారు.

భాగవతం ఇంటింటి గంధమే కాక ప్రతినోటా విసరించే గంధము కావడానికి ముఖ్యకారణం అందులోని పద్యాల మాధుర్యం, విశ్వజనీనత అని డా॥ వేంకటావధాని పేర్కొన్నారు. అందులో పద్యాల్ని కథా సంబంధిగా ఉటంకించనక్కరలేదు. నిత్యజీవితంలో సంఘటనానుసారంగా ఆత్మవేదనాను భూతిపరంగా ఎవరయినా పోతన్న పద్యాల రూపంలో తన భావాన్ని కూడా తెలియచెప్పవచ్చు. ఆ పద్యాల ప్రాచుర్యానికి ఇది ప్రధాన ప్రాతిపదిక అన్నారు. సమాస రచనలో పోతన్న విశిష్టతను, ఉదాత్తంగా భావం ప్రకటించడంలో గల నేర్పును, పరమాత్ముని నిందింపవలసిన పాత్రల వాక్యాలు ప్రాయాల్సి వచ్చినప్పుడు చూపిన వ్యంగ్య వైభవాన్ని డా॥ అవధాని సోదాహరణముగా తెలియజేశారు. భాగవతం మోక్షమార్గం కరతలామలకం కావించే గంధమని అందులో భిన్నభిన్న భక్తి వైభవులను రూపించే ఆఖ్యానాలున్నాయని ఆయన వివరించారు.

భాగవతం మహోత్కృష్ట కావ్యం, దాన్ని పఠించి అందులోని మేలు గ్రహించకపోవడం మన దురదృష్టమే అవుతుందిగాని ఆ గంధం లోపంకానేరదని డా॥ అవధాని సాహిత్యకులను హెచ్చరించారు.

రంజని అధ్యర్యాన వచ్చే నెలలో, ఆపైనెలలో ఇలాగే రామాయణ, మహాభారతాలను గురించి కూడా సమీక్షోపన్యాసాలేర్పాటు చేయబడ్డనున్నాయి.

నిన్నటిసమావేశాన్ని అకౌంటెంట్ జనరల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యన్ ప్రారంభించారు. రంజని అధ్యక్షుడు శ్రీ ఆచార్య అధ్యక్షత వహించారు.

---

400 భారతీయులకు దక్షిణాఫ్రికా పౌరస్వత్వం

ప్రిటోరియా, జులై 27

దక్షిణాఫ్రికా ప్రభుత్వము వెలువరచిన గెజిట్ ప్రకటన ప్రకారం గత సంవత్సరం అక్టోబరు నెల నుండి ఈ సంవత్సరము మార్చి నెల వరకు పౌరస్వత్వ హక్కులేని వయస్సు మీరిన 400 మంది భారతీయులకు దక్షిణాఫ్రికా పౌరస్వత్వ హక్కును కలిగిస్తూ సర్టిఫికెట్లు జారీ చేయబడినట్లు తెలుస్తున్నది. వీరు భారత దేశములో జన్మించారు కాని 1950 సంవత్సరమునకు పూర్వమే దక్షిణాఫ్రికా దేశమునకు వెళ్ళి అచ్చటే స్థిర నివాసులయ్యారు.

"ప్రతీకారం"

నాటిక ప్రదర్శన

రైల్వే కోడూరు, జులై 27

రైల్వే కోడూరులో ఈనెల "శ్రీనివాస నాట్యమండలి" వారిచే 10, 12 సంవత్సరాల బాలబాలికలతో "ప్రతీకారం" అను నాటిక ప్రదర్శించారు. దీన్ని శ్రీ ఉమ్మెత్తలక్షిపన్ రావు రచించారు. డైరెక్టర్ యం. ప్రసాదరాజు, ఎం.వి. కుమార్, ఎం. భాస్కరరాజు, పి. నరహరిపన్, ఎం.జి. శేఖర్ డి. శ్రీరాంరాజు, ఎస్. లక్ష్మీకాంతమ్మ, కె. సరస్వతి నటించారు.

56 వ ఏట అడుగిడుతున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి

నిరాడంబరుడు-వేషంలోనూ, మాటల్లోనూ- చిన్నా పెద్ద జారతమ్యము లేకుండా అందరితోనూ కలుపుగోలుతనముగా, పలుపరుగా, చలాకీగా మాట్లాడే యువకులలో-యువకుడు పెద్దలలో పెద్ద.

చిన్నబాడే తడిని కోల్పోయిన శ్రీ బ్రహ్మానందరెడ్డి గారికి విద్యాబుద్ధులు నేర్పి, పట్టభద్రుడుగా సమర్థుడై నటువంటి వాదనాపటిమగల న్యాయవాదిగా జేసిన ఘనత వారిజ్యేష్ఠసోదరుడు స్వర్గీయ శ్రీ వెంకటరెడ్డిగారిది. శ్రీ వెంకటరెడ్డిగారే వీరిని తీర్చిదిద్దిన గురువు, సచివుడు, దైవము. ఈనాటికీ ఏ సభలలోనయినా శ్రీ వెంకటరెడ్డి గారి పేరు స్మరణకు వచ్చినప్పుడెల్లా ఆయన కండ్ల నీరు పెట్టి, గద్గద స్వరముతో బాలనేవు మాట్లాడలేని స్థితి, వారి అన్నదమ్ముల అనురాగాలకు, ప్రేమకు నిదర్శనము. వీరిరెండవఅన్న శ్రీ వెంగళరెడ్డిగారు మంచివ్యవహార్త పరిపాలనాదక్షుడు, కార్యవాది, దేశభక్తుడు. వీరిరువురు కవల సోదరులను కునేటట్లుగా మెలగుతుంటారు.

త్యాగానికి, పేరు ప్రతిష్ఠలకు ప్రసిద్ధిగన్న సంపన్న కుటుంబము వీరిది. పేరుకు తగినట్లు కాసులకు కొదువ లేదు. తల్లిదండ్రులు త్యాగధనులు. నిరాశాన్నదాతలు. మేనమామలు వ్యవహారదక్షులు. పెద్దభూస్వాములు. వీరి అభ్యుదయానికి తల్లిదండ్రుల దాతృత్వమే కారణమంటారు ఆప్రాంతపు జనులు.

ఆంధ్ర రాజకీయాలలో గుంటూరు గొప్పతనమునకు పేరుపడ్డది. ప్రథమ శ్రేణి ఆంధ్ర నాయకులు దేశభక్తకొండా వెంకటప్పయ్య పంతులు, ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, ఉన్నవ లక్ష్మీనారాయణ, గొల్లపూడి సీతారామశాస్త్రి ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారలను కన్నతల్లి ఆ జిల్లా. ఆనాటి పల్నాడు ఫారెస్టు సత్యాగ్రహము రెండవ వార్షికంగా ప్రసిద్ధికెక్కిన పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమము విద్యార్థిగా ఉన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి రక్తాన్ని ఉడుకెక్కించి, విద్యకు స్వస్తి చెప్పి స్వరాజ్య సంరంభంలో చేరవలెనన్న ఆసక్తి కలుగజేసింది. అయితే ఆయనలోని దీక్షాలోచన పటిమ ఆ నిర్ణయాన్ని చదువు సంధ్యలు పూర్తిచేసేవరకు జాయిదా వేయించివేసి.

ఈయన మామగు మీసాలనాడే పట్టభద్రుడయి, ప్రతిష్ఠతో పాటు ధనాన్ని ఆర్జించుకోవలె ననెడి ఆశతో వ్యాయవాదవృత్తిని చేపట్టారు. చేసిన కొద్దికాలం ప్రాక్టీసులోనూ తెలివైన వాడూ, చురుకయినవాడూ, మొంతో భవిష్యత్తుకలవాడూ అని పెద్దల ప్రశంసల నందుకున్నాడు. క్రిమినల్ లాయరుగా పెద్దఫీజులను ఆకర్షించే ప్రతిభతి కూడ లభించింది. గురి తప్పకుండా పాయింట్‌స్కోర్ జేసే ముచ్చ క్రీడా విలాసి కూడ ఆయన. నేటి రాజకీయ చతురతకు ఆనాటి టెన్నిస్ హాకీఆటల దక్షత పోగిచేసిన దనుకుంటాను.

1936 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభకు అధ్యక్షులు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు. ఆ సభ చేపకుచొరవకు తగిన గుణగణాలుగల ప్రధాన కార్యదర్శి మహోజుపి బులుసుసాంబమూర్తి గారు. వీరిద్దరు సోల్జరు-స్టేట్స్‌మన్, ముందుచూపుగాని, వెనుకంజలేనివారు 'యశోవా, మృత్యువా' వీరి నినాదము. 1937 మచ్చారు శాసనసభకు ఆంధ్రలోని రెండు స్థానాలు మినహా గెలుచుకున్నఘనత వీరిద్దరిది. 1937 శాసనసభల ఎన్నికలకు ప్రాతిపదికగా 1936 వ సంవత్సరములో జిల్లా బోర్డులమ స్వాధీనము చేసుకోవలె ననెడి వ్యూహరచన చేశారు వీరిరువురు. ఆనాడు స్థానిక సంస్థలన్నియు ధనవంతులు, భూస్వాములు అగు జస్టిస్ పార్టీ వారి స్వాధీనములో ఉన్నవి.

గుంటూరు జిల్లాలోని కాంగ్రెసు నాయకులు పరిసిద్ధులయినట్లే, జస్టిస్ పార్టీ నాయకులు ప్రతిష్ఠా, గౌరవము గలవారు చాలా ధనవంతులు, భూస్వాములు, బలవంతులు కూడా. ఆనాడు వారిని ఓడించుటకు ప్రహ్మప్రయత్నము కావలసి వచ్చినది. ఈ సంరంభానికి ప్రథమ సైనికుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి గారిని నిర్ణయించి ఒంగోలు జిల్లా బోర్డు అధ్యక్షులుగా ఒక ఓటు మెజారిటీతో తెలివించి అయ్యారు ఆంధ్రకేసరి ప్రకాశము పంతులుగారు. ఒక ఓటు మెజారిటీగల పార్టీలోనే బలవంతుడై వ్యవహార దక్షతగల ప్రత్యర్థి శ్రీ పాముల పాటి వెంకట కృష్ణయ్య గారు ఉపాధ్యక్షులయినప్పటికీ జిల్లాబోర్డును తెలివి తేటలతో దక్షతతో సాగించి, చిన్న వయస్సునాడే, పెద్దల మన్ననల నందుకున్నారు శ్రీ బ్రహ్మానంద రెడ్డి గారు. జిల్లా కాంగ్రెసు రాజకీయాలలో శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ మంతెన వెంకటరాజు గారలతో జిల్లా రాజకీయాలను ప

మహబూబునగరు జిల్లాలో 2518 మంచినీటి బావులు

నీటిసప్లయి పథకాలకై 130 లక్షలకు ప్రతిపాదనలు

మహబూబ్‌నగర్, జూలై 27

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సమావేశం, జూలై 23వ తేదీన శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ యస్.ఎన్. అనంటకూడా హాజరయినారు.

జిల్లాలో అమలు జరపవలసిన వివిధ అభివృద్ధి పథకాలు చర్చించబడ్డాయి. 1965-66 సంవత్సరానికి 121.30 లక్షల ఖర్చుతో 2518 బావులను, గ్రామీణ నీటిసప్లయి పథకం కింద తీర్చాటు చేయాలని, ప్రతిపాదించబడింది. 1963-64వ సంవత్సరములో 17, 1964-65 లో 24 రక్షిత నీటి సప్లయి పథకాలను ఈ జిల్లాకు ప్రభుత్వము మంజూరుచేసింది. వీటి నిర్వహణకు 16.78 లక్షలురూపాయలుఖర్చవుతుందని అంచనా వేయబడింది.

మాధ్యమిక పాఠశాలలను, సెకండరీ విద్యాలయాలుగా మార్చేకంటే, ప్రస్తుతం ఉన్న సెకండరీ విద్యాలయాలలో పైతరగతులనుప్రారంభించటానికి ప్రాధాన్యమీయాలని శాసనమండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారి సూచించారు.

సమావేశ ప్రారంభంలో శాసనసభ్యులు శ్రీరామచంద్రరావు కల్వాని, శ్రీఅలపాటి వెంకటాస్వామయ్య మృతికి సంతాపాన్ని ప్రకటించే తీర్మానాన్ని ప్రతిపాదించారు. రెండు నిముషాల పాటు మౌనాన్ని పాటించారు.

శాసనమండలి సభ్యులు శ్రీ కె. సుబ్రహ్మణ్యనాయుడు వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ జిల్లా పరిషత్ అధ్యక్షులు, కొల్లాపూరులోని వెనుకబడిన తరగతుల కాలనీ పూర్తిగా వెనుకబడిన తరగతులవారికే గాదని, సూటికి 90 వంతులు వీరికి, మిగిలిన పదిశాతంలు షెడ్యూలు కులాలవారికి అని చెల్లడించారు.

ఈ కేంద్ర పథకం, జిల్లాలో కొల్లాపూరులో మాత్రమే అమలు జరుపబడింది.

కేంద్రంపై గుజరాత్ జనసంఘం రిట్

రాష్ట్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికై ప్రయత్నం

అహ్మదాబాద్, జూలై 27

పాకిస్తాన్‌తో కచ్-సింధు ఒప్పందం కుదుర్చుకోడానికి భారత ప్రభుత్వానికి గల అధికారాన్ని ఛాలెంజ్‌చేస్తూ గుజరాత్ హైకోర్టులో రిట్ దాఖలు చేయడానికి గుజరాత్ జనసంఘ కార్యవర్గం నిన్న సమావేశమై నిర్ణయించింది. రిట్ ఎప్పుడు దాఖలుచేసేది మాత్రం అందులో పేర్కొనబడలేదు.

కచ్‌లో సరిహద్దుల్ని రక్షించకపోయినందుకు గుజరాత్ ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని ప్రకటించేందుకు ఒక తీర్మానం తేవాలని జనసంఘం గుజరాత్ శాసనసభ ప్రతిపక్షాల బలాన్ని కూడా కూడగట్టుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఢిల్లీలో ఆగస్టు 16 న ప్రదర్శనలు జరుపడానికి వెయ్యిమంది వలంటీర్లను సంపడానికి కూడా నిర్ణయించబడింది.

గోవా, డామన్, దాదా-నాగర్ హవేలీల్ని గుజరాత్‌లో కలపాలని మరో తీర్మానం చేయబడింది.

ప్రమాదాల నివారణకు రైల్వే బోర్డు కృషి

నగరంలో గోష్ఠిలో డైరెక్టరు ఖోస్లా వివరణ

హైదరాబాద్, జూలై 26

అఖిలభారత రైల్వే భద్రతా వ్యవహారాల గోష్ఠి నేడిక్కడ ప్రారంభమైంది. ఇట్టి సమావేశం మన దేశములో జరగటం ఇదే ప్రథమం. దీనికి అన్ని రైల్వే మండలాల భద్రతా శాఖ ఉద్యోగులు హాజరవుతున్నారు. యీ గోష్ఠి మూడు రోజులు జరుగుతుంది.

రైల్వే ప్రమాదాలను వారించి, రైల్వేలు దేశ పారిశ్రామికాభివృద్ధికి సహాయపడవలసిన అవసరాన్ని, రైల్వే బోర్డు యొక్క భద్రతా శాఖ డైరెక్టరు శ్రీ జి. ఎస్. ఖోస్లా తమ ప్రారంభోపన్యాసంలో వివరించారు. అమెరికా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే, మన దేశములో జరిగే రైలు ప్రమాదాలు తక్కువని వీరు వెల్లడించారు మనదేశంలో జరిగే రైల్వే ప్రమాదాలు తగ్గుతున్నాయని సంఖ్యావివరాలనిచారు

సంవత్సరం క్రితం రైల్వే పాలనాయంత్రాంగంలో భాగముగా భద్రతా డైరెక్టొరేట్ వెలయిల్పడంచే రైల్వే ప్రమాదాల నివారణ కొరకు తగిన చర్యలు తీసికొనబడుతున్నాయని వివరించారు

సుమారు అరవై వేల మంది రైల్వే ఉద్యోగులకు రైల్వే ప్రమాద నివారణలో శిక్షణ నిచ్చామని ఇందుకు దేశ వ్యాప్తంగా 25 శిక్షణ కేంద్రాలను నడిపామని చెప్పారు.

ఢిల్లీజైలులో శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రభృతుల నిరాహారవ్రతం

కొత్తఢిల్లీ జూలై 26

బిహార్ సెంట్రల్ జైల్లో ప్రస్తుతం నిర్బంధంలో వున్న అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్, మరి 18 గురు డిటెన్యూలునిన్న ఉదయం నిరాహార వ్రతం పూనారని, ఢిల్లీ కమ్యూనిస్టు కమిటీ కార్యాలయ కార్యదర్శి శ్రీ శ్రీరామ్ ప్రకటించారు. దేశ రక్షణ నిబంధన ప్రకారం, వివిధ జైళ్ళలో డిటెన్యూలుగా వున్న తమ సహచరులకు ఉచితవసతులు కల్పించాలనికోరుతూ నిరాహారవ్రతం పూనారని శ్రీ శ్రీరామ్ తెలిపారు.

జైలు అధికారులు మాత్రం ఈ వార్తను ధృవపరచలేదు; ఖండించలేదు.

సుప్రీం కోర్టులో పెట్టుకున్న అపీలు విచారణకు వచ్చిన సందర్భములో, గోపాలన్ ప్రభృతులను ఢిల్లీకి తీసికొని వచ్చారు.

జైళ్లలోని కమ్యూనిస్టు డిటెన్యూలకు ఉచిత నివాస వసతులు కల్పించాలని కోరుతూ, జైలు ముందు వెయ్యిమంది ప్రదర్శనం జరిపారు. నిర్బంధ రక్షణ నిబంధనలను రద్దు చేయాలని, కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదలచేయాలని, డిటెన్యూల కుటుంబాలకు ప్రభుత్వము ఆర్థికసహాయం చేయాలని ప్రజల్నుకులు కోరారు.

అన్నదాత సుఖీభవ

భారతీయ భోజనపట్ల జర్మనుల ప్రీతి

హేంబర్గు, జూలై 27

జర్మన్ దేశపు వంటలకు ఏ ఎండూ చెప్పదగినంత పేరు ప్రఖ్యాతులు లభించలేదు. ప్రతి జర్మనుకూ సన్నిహితంగావుండేది బంగాళాదుంప. ఈ కారణం ప్రతి విదేశీయుడూ జర్మనువంటలలో బంగాళాదుంపలు ఎక్కువగా వుంటాయని అనుకొంటూ వుంటారు. అమెరికన్లు కూడా జర్మనులను, వీరి వంటకాలను చూచి "క్రాట్సు"అని పిలుస్తూ వుంటారు. ఇక ఫ్రెంచివారి సంగతి వేరే చెప్పక్కరలేదు. జర్మన్ల ఆహార విధానాలుచూస్తే వీరికి తగని చిరాకు. ఫ్రాన్సు నుంచి జర్మనీ వచ్చిన చాలా మంది కూడా జర్మనీలో వున్నంతకాలము ఆహారము విషయమై సతమతమయి పోతూ వుండేవారు. చాలా మంది ఫ్రెంచివారు, జర్మనీ భోజనముచేసిన తరువాత తమకు "కడుపు నొప్పిగా వుందని" అనటము మొదలు పెట్టారుట.

కాని, నేటి పరిస్థితి అది కాదు. జర్మనుల ఆహార నియమాలను గురించి విమర్శించే వారంతా తమ అభిప్రాయాలను మార్చుకొనవలసిన తరుణము ఆసన్నమయింది. జర్మనీలో యీనాడు వున్న ఆహార విధానము ఒకమాటలో చెప్పాలంటే అంతర్జాతీయ విధానము. ప్రపంచ దేశాలన్నీ యీ జర్మనీ ఆహార వ్యవహారాలలో కనిపిస్తాయి. యుద్ధముకాగానే ప్రజలలో కరువు కాటకాలు వచ్చి, ఆకలి బాధలు ఎక్కువయ్యాయి. ఎండిపోయిన పండ్లు తినే అలవాటు క్రమేణా రూపుమాసి పోయింది. రంగు చక్కర అంతకు ముందు విరివిగా వాడకంలో వుండేది. కాని యుద్ధానంతరం యిది కూడా పోయింది. బంగాళాదుంపవాడకము కూడా చాలా వరకు తగ్గిందని ఇటీవలి లెక్కల సేకరణ కార్యక్రమము ద్వారా వెల్లడయింది. ఈ కారు పశ్చిమ జర్మనీవాసులు "అతనాతనమైన" భోజనానికి అలవాటుపడినట్లు ప్రతికలుసైతం వ్రాస్తున్నాయి.

ఆహార రంగంలోవచ్చిన మార్పులలో మొదటిది కోడి పలావు. పశ్చిమ జర్మనీ ఆర్థికరంగము అభివృద్ధికాని దశలో, కోడి పలావును యితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసికొనేవారు. ఇప్పుడు ఆ పద్ధతికి స్వస్తి చెప్పారు. 48 సంవత్సరాల ఆస్ట్రియను ప్రెడరికు జాన్ అనే వ్యక్తి, యిందుకుగాను పథకంఒకటి కనిపెట్టి, తనకు తెలిసిన వారందరికీ ఆర్థిక సహాయం చేశారు. ఫలితంగా, పశ్చిమ జర్మనీలో ఒక మోస్తరునగరాలు,పట్టణాలన్నింటిలో రెస్టరెంట్లు వెలిశాయి. ఈపథకం ఆశాజనకంగా కనిపించేసరికి యీ యత్నం యిదే రంగంలో మరికొంత ముందుకు వెళ్ళి, కోడితో రకరకాలను కనుగొని, తన పేరు చిరస్థాయిగా వుండేలా చేసికొన్నారు. ఇలానే అసంఖ్యాకమైన హోటళ్ళు మొలకలెత్తటానికి పరిస్థితులు అనుకూలించాయి. జర్మను ఫిలింకారు రోమీ షీడరుకు సవతి తండ్రి అయిన బ్లాటిరను యీనాటి పశ్చిమ జర్మనీ హోటళ్ళలోకెల్లా అగ్రగణ్యులుగా పరిగణిస్తూ వుంటారు. ఈయన శాలూకు భోజన హోటళ్ళు దేశమంతటా వున్నాయి.

ఒకవైపు క్రొత్త క్రొత్త విధానాలు పెరుగుతున్నప్పటికి, జర్మనులు కొందరికి భారతీయ భోజనం మీద, ఇష్టం ఎక్కువవుతుండేది. ఒకప్పుడు ప్రేళ్ళమీద లెక్కించగల ఈ హోటళ్ళ సంఖ్య యీనాడు విపరీతంగా పెరిగిపోయింది. భారత దేశపు భోజన పదార్థాలపట్ల జర్మనులు ఇటీవలి కాలంలో ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఇలా చూపటంలో ఆశ్చర్యం లేదు. కారణం చవులూరించే కమ్మని భారతీయ భోజనం స్వర్గానికి తొలి సోపానం.

(యు. పి. ఎస్.)

ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్లభాషాశాఖాధిపతి డా॥ యస్, కె. కుమార్ అమెరికా కాన్సుల్ జనరల్ అల్బర్టు వి. ఫ్రాంక్లిన్‌తో చర్చిస్తున్నదృశ్యం. చిత్రంలో ఉస్మానియాలో లిటరేచర్ రిసెర్చిస్కాలర్ శ్రీ హరిసింగ్ అంగ్లశాఖ కార్యదర్శి డా॥ ఎ. వి సర్వానే కూడా ఉన్నారు.

సికిందరాబాద్, కంటోన్మెంటు నియోజకవర్గాల ఓటర్ల జాబితాల సవరణ

సికిందరాబాదు, జూలై 27

ప్రభుత్వ ఆజ్ఞల ప్రకారం, సికింద్రాబాదు, సికింద్రాబాదు కంటోన్మెంటు ఎసెంబ్లీ నియోజకవర్గాల ఓటరి జాబితాలు మార్పులు చేర్పులుచేసి సమగ్రంగా సవరించబోతున్నారు. ఈ పరిశీలనలో, ప్రతి ఇంటికీ తిరిగి దర్యాప్తు చేయరు. ఎన్నికల రిజిస్ట్రేషన్ కార్యాలయంవారికి అందిన సరియైన సమాచారాన్నిబట్టి ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు జరుగుతాయి.

ఈ విషయమై మున్సిపల్ కార్పొరేషన్ చేసిన ప్రకటనలో ఇలా పేర్కొనబడింది. 1965 వ సంవత్సరం జనవరి ఒకటవ తేదీనాటికి 21 సంవత్సరముల వయసునిండిన ఈ నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్నవారంతా ఓటర్లుగా నమోదు చేయించుకొనవచ్చును. పైన పేర్కొనబడిన రెండు నియోజకవర్గాలకూ అసిస్టెంటు మునిసిపల్ కమిషనర్ శ్రీ సీతారామయ్య చౌదరి ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసరుగా వ్యవహరిస్తారు. వీరి కార్యాలయం సికింద్రాబాదులో. సర్దార్ పటేల్ రోడ్డులోని మునిసిపాలిటీ అధికార భవనాలలో ఉన్నది. ఎన్నికల జాబితాలు ప్రజల సౌకర్యార్థం వీరి కార్యాలయంలో బహిరంగంగా ప్రదర్శించబడ్డాయి.

బొగ్గుగనుల నిర్వహణ

న్యూఢిల్లీ, జూలై 27

ఈయేడు ఫిబ్రవరి నెలలో దేశములో 829 బొగ్గుగనులు పనిచేస్తున్నాయనీ, వీటిలో సగటున రోజుకు 421,956 మంది కార్మికులు పనిచేస్తున్నారని అంచనా వేయబడినట్లు, గనుల ప్రధాన ఇన్‌స్పెక్టరు ప్రకటించిన అధికార లెక్కలబట్టి తెలుస్తున్నది. అక్రిందటి నెలలో దేశములో 827 గనులు పనిచేశాయి. వాటిలో సగటున రోజుకు 420,316 మంది కార్మికులు పనిచేసేవారు.

ఒంటెపాల వాడకంపై పరిశోధనలు

న్యూఢిల్లీ, జూలై 27

ఒంటెపాలు మనుష్యుడు ఉపయోగించడానికి అర్హమయినవా?

ఆహార వ్యవహారాల కేంద్ర కమిటీ రేపు సమావేశమయినప్పుడు ఈ అంశాన్ని పరిశీలిస్తుంది. ఒంటెపాలను ఆహారంగా ఉపయోగించడములో దోషమేమి లేదని నిర్ణయించబడిన ఈపాల వాణ్యతనుగూర్చి కొన్ని నియమాలు ఏర్పరచబడుతాయి.

రాజస్థాన్‌లో కొన్నిచోట్ల ఒంటెపాలు ఆహారంగా వాడబడుతున్నాయి. ఆహార నిపుణులు ఒంటెపాలు ఆవుపాలవలెనే కొవ్వు తదితర పోషక పదార్థాలు కలిగి వున్నాయని వీనిని ఉపయోగించుకొనడంలో దోషంలేదని అభిప్రాయ పడుతున్నారు. రష్యాలో ఒంటెపాలతో రకరకాల తీపి బండారాలు తయారు చేస్తున్నారు. మధ్య ఆసియాలో ప్రజలు ఒంటెపాలను విశేషంగా వాడుతారు.

వ్యవసాయ పరిశోధన సంఖ్యావివరాలసంస్థ

న్యూఢిల్లీ, జూలై 27

వ్యవసాయ పరిశోధన సంఖ్యా వివరాల సంస్థ (భారత వ్యవసాయ పరిశోధనమండలి) పదకొండో స్నాతకోత్సవానికి, కేంద్రఆహార,వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించి, స్నాతకోపన్యాసం యిస్తారు. ఈస్నాతకోత్సవం ఈ నెల 28న జరుగుతుంది.

ఈసంస్థలో, వ్యవసాయ సంఖ్యా వివరాలకు సంబంధించిన కోర్సులలో ఉత్తీర్ణులయిన వారికి మంత్రి డిప్లమాలనూ, సర్టిఫికెట్లనూ, బహుమతులనూ పంచిపెట్టుతారు.

మిడ్నాపూర్‌లో కాంగ్రెసు వాదుల చర్య

కామరాజుకు పి. సి. సి- అధ్యక్షుని హెచ్చరిక

కలకత్తా, జూలై 27

బూటకపు కాంగ్రెసు సభ్యత్వాలు గూర్చి దర్యాప్తు చేయడానికి గత వారం పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు అజయ్ ముఖర్జీ మిడ్నాపూర్ వెళ్ళగా అతన్ని అక్కడి కాంగ్రెసు ఆఫీసులో ప్రవేశించ నివ్వలేదట. అవాంఛనీయ మయిన పరిణామాలు జరుగకుండా ఉండుటకయి ముఖర్జీ తిరిగి వచ్చినట్టు కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్‌కు పంపిన టెలిగ్రామ్‌లో తెలుపుకున్నాడు.

నాల్గో ఫైనాన్స్ కమిషన్ నివేదిక

15ఆగస్టు కు రాష్ట్రపతికి సమర్పణ

మద్రాసు, జూలై 27

వచ్చే ఎండేళ్ళకు-1966 ఏప్రిల్ 1నుండి 1971మార్చి 21వరకు-ఆర్థిక కమిషన్ అధ్యక్షులుగా ఉన్న డా॥ పాళాల వెంకట రాజమన్నార్ తమ నివేదికను ఆగస్టు 15నాటికి రాష్ట్రపతికి సమర్పిస్తారు.

మొన్న లైలుదేరి ఆయనఢిల్లీ వెళ్ళారు. నివేదిక తయారైంది. దానికి తుది మెరుగులు దిద్దడానికి నాల్గో ఫయినాన్స్ కమిషన్ నిన్నటి నుండి ఢిల్లీలో సమావేశమౌతున్నది.

బ్లాకు కాంగ్రెసు సంఘాల స్థాపన

25గురు క్రియాశీలసభ్యులుంటే చాలునని అనధికార తీర్మానం ఆమోదం

బెంగుళూరు, జూలై 26

నిన్న ఎఐసిసి సమావేశాలలో ఒకేఒక్క అనధికార తీర్మానం పరిశీలించబడి ఆమోదించబడింది. బ్లాకు కాంగ్రెసు కమిటీల ఏర్పాటునుగూర్చిన యీ మామూలు తీర్మానం సవరించాలని సూచిస్తూ శ్రీ జి.ఆర్. చూభాచాలా ఆ అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారము బ్లాక్ కాంగ్రెసు కమిటీ స్థాపనకు 50మంది క్రియాశీలసభ్యులవసరము. ఈ తీర్మానంద్వారా ఆసంఖ్య 25కు తగ్గించబడింది.

ఈ అధికార తీర్మానంమీద చర్చ జరుగనేలేదు అధ్యక్షుడు శ్రీకామరాజ్ తీర్మానాన్ని ఓటుకు పెట్టగా ఏకగ్రీవముగా ఆమోదించబడింది.

స్వేచ్ఛాయుతమైన సంస్థాగత ఎన్నికలు

కాంగ్రెసు అధ్యక్షుని హామీ

బెంగుళూరు, జూలై 26

అవస్థ నుండి డిసెంబరులోగా వివిధ దశలలో జరుగనున్న సంస్థాగత ఎన్నికలన్నీ స్వేచ్ఛగా సక్రమంగా జరుగుతాయని కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడు హామీఇచ్చారు శ్రీ కామరాజ్ నేడిక్కడ పి.సి.సి.లఅధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో ప్రసంగించారు.

నేడీ సమావేశం కాంగ్రెసు ప్రాథమిక సభ్యుల్ని క్రియాశీలసభ్యుల్ని చేర్చే విషయమై వివిధాంశాల పరిశీలనకు ఏర్పాటు చేయబడింది. శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు. శ్రీమతి ఇందిరాగాంధీ కూడా ప్రసంగించారు. కాంగ్రెసు యువజనవిభాగాన్ని, మహిళా విభాగాన్ని పరిపుష్టం చేయాలని ఆమె పి.సి.సి.ల అధ్యక్షుల్ని కోరింది. కార్యకర్తలకు శిక్షణఇచ్చేందుకు కాంగ్రెసు శిబిరం ఒకటి ఢిల్లీలో ఏర్పాటుచేయ తలపెడుతున్నట్లు కూడా ఆమె అన్నారు.

ప్రతి క్రియాశీలసభ్యుడూ 6 వేలు గాని అంతకుమించిగాని ఆదాయము కలిగిఉంటే పార్టీకి విరాళముగా ఒక శాతము ఆదాయాన్ని అందజేయాలి. ఇందుకు మరికొంత వ్యవధి ఇవ్వాలని కూడా నేటి సమావేశంలో నిర్ణయించారు.

చిలీలో తుఫాను

8 మంది మృతి, 5 వేలమంది నిరాశ్రయత

శాంటియాగో(చిలీ), జూలై 27

మధ్య-దక్షిణ చిలీదేశ ప్రాంతంలో 750 మైళ్ళ తీర ప్రాంతమందు తీవ్రమయిన తుఫాను సంభవించి వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ తుఫానుకు, నదులు పొంగివచ్చిన వరదలకు గత రెండు దినాలలో 8 మంది చనిపోయారు. 5 వేల మంది నిరాశ్రయులు అయ్యారు. నష్టం అంచనాలు ఇంకా తయారు కాలేదు.

వరదలలో చిక్కుకున్న ప్రజలను కాపాడడానికి హెలికాప్టర్లు వాడబడుతున్నాయి.

బరోపా పర్యటన నుండి ఇటీవలనే తిరిగివచ్చిన చిలీ అధ్యక్షుడు ఫ్రేరీ తక్షణమే సహాయకార్యక్రమాలకై ధనాన్ని మంజూరు చేశాడు.

ఘగ్గార్ నది వరదలు

జైపూర్, జూలై 27

హనుమాన్‌గఢ్ పట్టణానికి, హనుమాన్‌గఢ్ రైలుస్టేషన్‌కు మధ్య గల రోడ్డులో 80 అడుగుల పొడవుగల రోడ్డు ఘగ్గార్ నదీప్రవాహపు వరదల తాకిడికి కొట్టుకుపోయిందని అధికార రీత్యా తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు ఏది మిత్రదేశం, శత్రుదేశ మేది?

అమెరికా సమాచార విభాగం ప్రజాభిప్రాయ సర్వేను నిలిపివేస్తూ పాక్ ఆదేశం

కరాచీ, జూలై 27

విదేశాంగ విధాన ప్రశ్నావళిని గురించిన పాకిస్తాన్ ప్రజాభిప్రాయ సేకరణకు అమెరికాసమాచారవిభాగం తలపెట్టిన సర్వేను నిలుపు చేయాల్సిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఆదేశించింది.

అమెరికా, చైనా, రష్యా, ఈజిప్టు ఇండోనీషియా దేశాలలో ఏది పాకిస్తాన్‌కు ఉత్తమ మిత్ర దేశమనీ, ఏది శత్రుదేశమనీ భావిస్తున్నారో తెలుపవలసిందిగా అమెరికా సమాచార విభాగము వెలువరించిన ప్రశ్నావళిలో పాకిస్తాన్ ప్రజల్ని కోరిఉంది.

పాకిస్తానీ విధానాలకు సంబంధించిన ముఖ్యాంశాలపై ప్రజాభిప్రాయ సర్వేలకు పూనుకోవలదని విదేశీ దౌత్య కార్యాలయాలకూ, అంతర్జాతీయ సంస్థలకూ పాక్ విదేశాంగశాఖ ఒక సర్క్యులర్ పంపుతున్నది కూడా.

పాకిస్తాన్‌కు అమెరికా సహాయం వాయిదా వేయబడిన నిర్ణయం వలన ప్రభావితమై పాకిస్తాన్ ఈలాంటి ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు భావించబడుతున్నది.

పాకిస్తాన్ విదేశాంగ విధానం, పాకిస్తాన్ భద్రతా వ్యవహారాలకు సంబంధించిన అన్నిరకాల వార్తలు, ప్రచార సాహిత్యాలను సెన్సారు చేసే అధికారాన్ని పాంచేట్లు ఒక బిల్లును కూడా పాకిస్తాన్ ప్రభుత్వం జాతీయ శాసనసభలో ప్రవేశపెడుతున్నది. ఈ బిల్లు ప్రచారం ప్రభుత్వ పరిశీలనకు పంపబడిన వార్తలు, ప్రచారసాహిత్యంపై పరిశీలన 72 గంటలలోగా తేలిపోవాలని కూడా నిబంధింపబడింది.

రేట్లు పెంచినందుకు కలకత్తాలో ట్రాం పనివారి సమ్మె

కలకత్తా, జూలై 28

రాష్ట్ర ప్రభుత్వానుమతితో కలకత్తా ట్రాంవే కంపెనీ వారు రేట్లు పెంచినందుకు నిరసనగా మూడువేల మంది ట్రాంవే కార్మికులు నేడు లాంఛనప్రాయంగా సమ్మె జరిపినందున ఈవేళ కలకత్తా నగరంలో ట్రాములు నడువలేదు

క్రిక్కిరిసిన ప్రయాణీకులతో ఈవేళ అదనపు బస్సులు కూడా నడుపబడినాయి. టాక్సీలు, రిక్షాలు, టాంగాలు మున్నగువాటికి నేడు గిరాకీ పెరిగింది.

కలకత్తాలో మొత్తం 416 ట్రాములున్నాయి. కలకత్తాలోను, పారిశ్రామిక నగరమయిన హౌరాలోను ఈ ట్రాముల ద్వారా రోజూ 9 న్నర లక్షలమంది ప్రయాణం చేస్తుంటారు.

నాల్గవ ప్రణాళికలో గ్రామీణ పరిశ్రమ అభివృద్ధి

అనుసరించదగిన పథకాలనుగూర్చి ఖాదీబోరు చర్చలు

కోయంబత్తూరు, జూలై 27

నాల్గవ ప్రణాళికా కాలములో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికిరూపొందించదగిన పథకాలనుగూర్చి ఖాదీ గ్రామీణ పరిశ్రమలబోర్డు చర్చించింది. ప్రణాళికా సంఘముతో సంప్రదించి, వీటిని స్థిరీకరిస్తారు. నాల్గవ ప్రణాళికా కాలములో పలురకాల గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి చేయవలచిందని ఖాదీ-గ్రామీణ పరిశ్రమల సంస్థ ప్రతినిధి ప్రతికలవారికి వివరించారు. 4వ ప్రణాళికాకాలములో ఖాదీ ఉత్పత్తి 228కోట్ల రూపాయలకూ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి 634 కోట్ల రూపాయలకు పెంచబడుతుందనికూడా వీరు వివరించారు.

హత్యాప్రయత్నవార్త అసత్యమని నాజర్ ప్రకటన

కైరో, జూలై 27

తమనివాస గృహముపై బాంబులు లేవి, తమను హత్య చేయుటకు జరిగిన ప్రయత్నము విఫలము చేయబడినట్లు విదేశాలలో ప్రచారమయిన వార్త యథార్థముగాదని అధ్యక్షులు నాజర్ ఖండించారు.

లెయిరూట్ పత్రికలో ప్రచురించబడిన ఈవార్తను బెహరాన్, దమాస్కస్, ఇస్రాయిల్ రేడియో స్టేషన్లు ప్రసారము చేశాయి.

"మన శత్రువులైన సామ్రాజ్యవాదులు, యూదులు, అభివృద్ధి నిరోధకులు గత సంవత్సరము ఇట్టి అబద్ధాన్నే ప్రచారము చేశారు. తిరిగి ఈ సంవత్సరము అలాగే చేశారు" అని అధ్యక్షులునాజర్ అలెగ్జాండ్రియాలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

కారిబియన్ రాజ్యాల్లో బ్రిటిష్ రాణి పర్యటన

లండన్, జూలై 27

వచ్చే సంవత్సరము ప్రారంభములో కారిబియన్ రాజ్యాలలో బ్రిటిష్‌రాణి ఎడింబరో ప్రభువూ అయిదు వారాలు పర్యటిస్తారు. ట్రినిడాడ్, టొబాగో, జమైకా, బ్రిటిష్ అధీన ప్రాంతాలలో పర్యటిస్తారు ట్రినిడాడ్-టొబాగోలో ఫిబ్రవరి ప్రారంభములోనూ, జమైకాలో మార్చిలోనూ ఈపర్యటన జరుగుతుంది. రాణి ఎడింబరో ప్రభువూ కలిసి కిందటిసారి 1958 నవంబరులో కారిబియన్ ప్రాంత రాజ్యాలలో పర్యటించినారు.

రూపాయి చెల్లింపుపై అమెరికా గోధుమల కొనుగోలు

1964 సెప్టెంబరు ఒప్పందం సవరణ

వాషింగ్టన్, జూలై 27

అమెరికా సప్లయిదార్ల నుండి భారత దేశం అదనముగాదాదాపు 59 లక్షల డాలర్ల గోధుమ, గోధుమపిండి, గోధుమ సామగ్రి కొనడానికి అనువుగా అమెరికా-ఇండియాల మధ్య 1964 సెప్టెంబరులో కుదిరిన ఒప్పందం సవరించబడినట్లు ఇక్కడ వ్యవసాయ మంత్రాంగం ప్రకటించింది.

8 కోట్ల 67 లక్షల బుషెళ్ల గోధుమకుగాను అయ్యే ఖర్చును భారత ప్రభుత్వం రూపాయల్లో చెల్లిస్తుంది.

ఈ అమ్మకం వల్ల లభించే ధనంలో 75 శాతం భారత దేశంలో ఆర్థికాభివృద్ధి ఋణం కింద అందజేయబడుతుందనీ, మరో 5 శాతం ధనం అమెరికా వారు భారతీయులు ప్రారంభించే వ్యాపారాలకు ఋణమివ్వడానికి కేటాయింపు అవుతుందనీ, మిగిలిన 20 శాతం భారత దేశంలో అమెరికా ప్రభుత్వ వినియోగానికి ఉంచుతారనీ కూడా అమెరికా వ్యవసాయ శాఖ ప్రకటించింది.

కొనుగోలు అధికారం వివరాలు తర్వాత ప్రకటించబడుతాయి.

కొడాలి గ్రామంలో కొట్లాట

15 మందికి గాయాలు

మచిలీపట్నం, జూలై 27

ఇక్కడికి 25 మైళ్ళ దూరానగల కొడాలి గ్రామములో రెండు వర్గాల వారి మధ్య సంభవించిన కొట్లాటలో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిలో తుమ్మలపంచాయతీ అధ్యక్షుడు శ్రీ రామారావుకూడా ఒకరు.

ఈకొట్లాట గత ఆదివారమునాడు జరిగింది.

గాయాలు తగిలినవారందరినీ మచిలీపట్నంఆసుపత్రిలోచేర్చారు.మరో ముగ్గురికి స్వల్పగాయాలు తగిలాయి.

ఈకొట్లాటకు కారణము తెలియరాలేదు.

అచ్చంపేట పంచాయత్ సభ్యులపై కేసు

నాగర్‌కర్నూలుజిల్లా మున్సిఫ్‌చే కొట్టివేత

హైదరాబాద్, జూలై 27

శ్రీయుతులు గడేవిశ్వనాథం, గౌస్ మోహియుద్దీన్, ఖాజా అలీముద్దీన్ అచ్చంపేట పంచాయత్ సభ్యులుగా ఉండుటకు అర్హులుకారని నోటీసు ఇచ్చినందు నై దీనిని ఆక్షేపిస్తూ వీరు దాఖలు చేసిన ఫిర్యాదును నాగర్‌కర్నూలుజిల్లా మున్సిఫ్ శ్రీ డి. వి. యస్. కృష్ణమూర్తి గత శనివారము కొట్టివేశారు.

ఈఫిర్యాదు దారులువారు చెల్లించవలసిన పన్నుల బాకీలు చెల్లించినందున అప్పటి సర్పంచి శ్రీ పి. ముత్యాలు వీరు పంచాయత్ సభ్యులుగా ఉండతగరని ఇచ్చిన నోటీసు వీరు ఆక్షేపించారు.

వీరుచేసిన ఫిర్యాదును కొట్టివేస్తూ వీరు ఈకేసుకు అయిన ఖర్చులు ఇచ్చుకోవలెనని ఇంతకుపూర్వపు సర్పంచ్ ఇచ్చిన నోటీసును ప్రమబద్ధమైనదని మున్సిఫ్ తీర్మానము చెప్పారు.

శ్రీయుతులు జి కృష్ణమాచారి, సి. నారాయణరావు ఫిర్యాదు దారుల తరపున, పి. బాలకృష్ణమూర్తి, డి. నరసింగరావు ప్రతివాదితరపున వాదించారు.

ఇంటికి ఎంచిన వస్తువ



యీ రోజులలో ఆడవాళ్లు కుట్టటమే కాకుండా పార్లు యిళ్లలో అన్నిటికన్నా ఒక స్యాయింగ్ మిషను కొని వుంచాలని వున్నది. ఆడవాళ్లకి కుట్టడం అంటే యిష్టం ఉషాకి ధన్యవాదాలు. కొన్ని రోజులు ముందు అన్ని రకాలలో స్యాయింగ్ మిషీన్లు కుట్టడంకోసం సంతోషం యింకా ఎక్కువ అయిపోయింది. ఉషా స్యాయింగ్ మిషీను మీ యింట్లో ఒకటి కొని ఇంటి అందమును ఎక్కువ చేయండి.

ఆకర్షణీయమైన మా వాయిదా కొనుగోలు పద్ధతిని గురించి మీ సమీపంలో ఉన్న ఉషా డీలరును సంప్రదించండి.

ఉషా కొనండి హాయిగా కుట్టండి

అమెరికా, యింగ్లాండ్, పశ్చిమ జర్మనీ వంటి 50 దేశాలలో ఆడవాళ్లు ఉషా స్యాయింగ్ మిషీన్లు పనిలో వ్యవహరిస్తారు

ఉషా ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.

భారత దేశానికి సోల్ సెల్లింగ్ ఏజంట్లు.

ఉషా సేల్స్ ప్రయివేట్, లిమిటెడ్, కలకత్తా

డివిజనల్ ఆఫీసు: సికిందరాబాద్, ఫోన్: 74878

త

దూరం నుంచి కంట్రోల్ పద్ధతిలో పనిచేసే మొదటి బొగ్గుగని

నాలుగవ అంతర్జాతీయ గనుల కాంగ్రెస్ సందర్భంలో లండనుకు వచ్చే వివిధదేశాల ఇంజనీర్లూ బ్రిటిష్ బొగ్గుగని పరిశ్రమలో జరిగిన సాంకేతికాభివృద్ధిని తెలుసుకుంటారు-దూరంనుంచి కంట్రోల్ పద్ధతిలో పనిచేసే- ప్రపంచంలోని మొట్టమొదటి బొగ్గుగనినిచూస్తారు.

ఇంగ్లీష్ మిడ్లాండ్స్ నాటింగ్‌హామ్ చేరువలోని బెవర్‌కోట్స్ శాలరీ ప్రారంభంతో బొగ్గుగని పరిశ్రమలో ఒక యుగం పతనమాప్తమై మరో యుగం ప్రారంభమైనది. పాత పద్ధతులకు బదులు గని త్రవ్వకం పరిశ్రమలో ఆధునిక పద్ధతులనూ, ప్రమాదాలను తగ్గించడముతో పాటు ఉత్పత్తిని ఎక్కువ చేసే పద్ధతులనూ ప్రవేశపెట్టడానికి చిహ్నమవుతుంది ఈకొత్త గని.

బ్రిటిష్ బొగ్గుగని త్రవ్వకం పరిశ్రమ 1947లో జాతీయమైనది. సుమారు 5,50,000ల మంది పని చేస్తున్నారు ఈ పరిశ్రమలో. సరసమైన ధరకు సరిపోయేటంత బొగ్గు సప్లయి చేయడం, వాణిజ్యం లాయకీగా ఉండే సంవత్సరాలలోనూ, ఇతర సంవత్సరాలలోనూ నిర్వహణ ఖర్చులకు సరిపోయేటంత డబ్బు సంపాదించడమూ ఈ పరిశ్రమ బాధ్యతలు.

లార్డు రోబెన్స్ నాయకత్వాన గత నాలుగు సంవత్సరాలలో యీ పరిశ్రమ చారా అభివృద్ధి చెందినది. ఉత్పత్తి సూటికి 23 వంతులు ఎక్కువైనది; యంత్రాల వాడకం సూటికి 98 నుంచి 78 వరకు పెరిగినది; పరిశ్రమలలో ఉపయోగించే బొగ్గుధర గత నాలుగు సంవత్సరాలలో పెరగలేదు; గని త్రవ్వకం కార్మికులవేతనము పగటున వారానికి పౌ॥రు. 40లు ఎక్కువైనది; గనికార్మికులకు అదనముగా ఏడు రోజులు సెలవు లభించినది; పరిశ్రమ తగ్గుతున్న ప్రాంతాల నుంచి విస్తృతమవుతున్న ప్రాంతాలకు వెళుతున్న కార్మికుల సౌకర్యానికి 5,000నివాస గృహాలను నిర్మించినారు; మనిషి అవసరం లేకుండా పనిచేసే గనిని ప్రపంచమంతటిలో మొదటి సారి నిర్మించినారని లార్డురోబెన్స్ ప్రసంగంలో వివరించినారు.

దృక్పథంలో మార్పు

దృక్పథంలోనూ, పద్ధతుల్లోనూ కూడా పెద్ద మార్పు వచ్చినది. ఈ పరిశ్రమ జాతీయ బొగ్గు మండలి నిర్వహణలోకి వచ్చినప్పటి నుంచీ చాలా మార్పులు వచ్చినవి.

జాతీయం చేసిన తరువాత బొగ్గుగని కార్మికుని జీవితం మెరుగు పడినది. గని త్రవ్వకం పనిలో ఎక్కువ శ్రమ కలిగించే పనికి యంత్రాలను వాడడం ప్రారంభమైనది. కొత్త గనులు ప్రారంభమైనవి. పాత వాటిలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టినారు. ప్రమాదాలను తగ్గించే పద్ధతులను ప్రవేశ పెట్టినారు గనులలో. కార్మికుని భద్రతకు అధిక ప్రాముఖ్యం ఇచ్చే శ్రద్ధ ఎక్కువైనది. గనులలో మరణాల సంఖ్య, గాయపడేవారి సంఖ్య తగ్గినవి.

గనుల చేరువలో ఫలాహారశాలలను నిర్మించినారు కొత్తగా. శాలరీలకు దూరంగా కొత్తగా నివాస గృహాలను కూడా నిర్మించినారు. స్థానిక సంస్థల సహకారంతో పని చేసే బొగ్గు పరిశ్రమ సాంఘిక సంక్షేమ సంఘం ద్వారా కార్మికులకు ఇంకా చాలా సౌకర్యాల నేర్పాటు చేసినారు.

ఈ రోజులలో గని కార్మికుడు మోటారు కార్లలో వెళుతూంటారు పని చేయవలసిన గనికి. గని ముఖద్వారం వద్ద మామూలు దుస్తులను తీసి గనిలో పనికి లాయకీగా ఉండే దుస్తులను ధరిస్తారు. గనిలో నుంచి బయటికి వచ్చిన తరువాత వేడినీళ్ళ స్నానం. మళ్ళీ మామూలు దుస్తులు వేసుకుని గనిలో పనికి వెళ్ళినప్పటి కంటే శుభ్రంగా బయటికి వస్తారు.

1947లో గనులన్నింటినీ సమైక్యము చేసిన తరువాత బ్రిటనులో బొగుగని పరిశ్రమ రెండు దశల్లో అభివృద్ధి చెందినది. ఉత్పత్తిని ఎక్కువ చేయడానికివీలుగా గనులను పునర్వ్యవస్థీకరించడం యుద్ధం తర్వాత ఏర్పాటయిన సంస్థచేయవలసినపని. ఇంధనం గిరాకీ ఎక్కువవుతున్న రోజులలో ఈ పని జరుగవలసి ఉండెను; సాలుకు 3,00,00,000ల టన్నులకు పెరుగుతున్న గిరాకీకి తగ్గట్లు ఎంత ఖర్చయినా లెక్కచేయకుండా సాధ్యమయిన ప్రతి ఒక్కటన్ను బొగ్గునూ తయారుచేయవలసి వచ్చినది ఆ సంస్థ అమలులో ఉండిన పది సంవత్సరాలలోనూ.

ఆ తరువాత 1957 లో బరోపాలో మార్కెట్ పడిపోయినది; అంతకుముందు 10సంవత్సరాలలో ఎంత త్వరగా వాడకం పెరిగినదో అంత త్వరగా, తగ్గిపోయినది మూడు సంవత్సరాలలో వాడకం, 3,60,00,000ల టన్నులయ్యేటు ఉత్పత్తిని తగ్గించినారు. పరిశ్రమలో పనివారిని 2,00,000 లు తగ్గించి 5,00,00 ల లోపుండేట్టు చేసినారు.

1960 కి పూర్వపు సంవత్సరాలలో ఉత్పత్తి పెరగడమూ, తగ్గడమూకూడా జరిగినప్పటికీఉత్పత్తి ఏమంత ఎక్కువ కాలేదు. ధరలను తగ్గించడానికి మాత్రమేకాక మూసి నుంచి వస్తున్న కొత్త పోటీ ప్రమాదాన్ని నిరోధించడానికి కూడా వీలుగాతయారయ్యే ప్రతి ఒక్కటన్ను ఉత్పత్తి ఖర్చు తగ్గించే నిమిత్తం ఉత్పత్తిని త్వరగా ఎక్కువ చేయడానికి త్వరత్వరగా కొత్త యంత్రాలను వెలికొల్పే కృషి ప్రారంభమైనది.

రకరకాల యంత్రాలు ప్రవేశించినయ్, బొగ్గును కోసి వాహనాలలో నింపే యంత్రం హైడ్రాలిక్ కప్పులపై ఆధారపడే పద్ధతి వచ్చినది. ఆతరువాత వచ్చినమార్పు రేడియో ధార్మిక శక్తితో పనిచేసే పరికరంతో యంత్రాన్ని నడిపించడం. ఆలాగే జరిగిన అభివృద్ధి గని ముఖద్వారంవద్ద పని అంతా దూరంనుంచి కంట్రోల్ పద్ధతిలో జరిగించడం,బొగ్గును తవ్వేప్రదేశానికి 30గజాల దూరంలో బొత్తాలను వత్తడంద్వారా పనిజరిగిస్తారు.

ఈ ప్రయోగం గనులలో 1963 లో ప్రారంభమైనది. వచ్చే రెండు సంవత్సరాలలో ఇంకా 18 గనులు ఈపద్ధతిలో పనిచేస్తవి, బెవర్‌కోట్స్‌లోని కొత్తగని ముఖద్వారంవద్ద ఉండే యంత్రాలను మాత్రమేకాక గనిలోని యంత్రాలను కూడా దూరం నుంచి కంట్రోలు పద్ధతిలో పని చేయించవచ్చు.

సాంకేతికవిజయాలు పరిశ్రమ నైతిక స్థయిర్యాన్ని ఎక్కువచేసి ఉత్పత్తిని పెంపొందించేందుకు దోహదపడినవి. పౌ 1,000 మిలియన్ ఖర్చుతో 300 పునర్ నిర్మాణాలు జరిగినవి.

—హెన్రీడొనాల్డుసన్

రచ్ ఒప్పందం అమలుపై 29న చర్చలు

న్యూఢిల్లీ, జులై 27

రచ్ యుద్ధవిరమణ ఒప్పందం అమలునుగూర్చి చర్చించుటకు ఇండియా పాకిస్తాన్ పోలీసు అధికారులు యీనెల 29న సమావేశం కాగలరని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి నిన్న ధృవపరచారు.

ఈ సమావేశం పాకిస్తాన్ లోనే జరుగుతుందని బహుశః ఇది రహీంఖాన్‌లో జరుగవచ్చని వీరన్నారు.

సెకండరీ పాఠశాలల ఇన్స్పెక్షన్

హైదరాబాద్, జులై 26

సెకండరీ పాఠశాలల ఇన్స్పెక్షన్ ఈ నెల మొదటి తేదీనుండి జిల్లాలలో ప్రత్యేకవర్గం పనిచేస్తున్నది. జిల్లా విద్యాశాఖాధికారులు పాలనా వ్యవహారాలపై ఎక్కువగా కేంద్రీకరించుటకు వీలుగా ఇట్టిమార్పు చేయబడింది.

ఈ నెల 18 వ తేదీన సికింద్రాబాద్‌లో జరిగిన మహాంకాళి జాతర సందర్భంగా దేవాలయానికి గవర్నర్ శ్రీ పట్టంతాను పిళ్ళై దంపతులు, సమాచార కార్మిక శాఖల మంత్రి శ్రీ గురుమూర్తి వెళ్ళి మాత దర్శనం చేసుకున్నారు. ప్రక్కన జాతర దృశ్యం కూడా.

వైద్య విశేషాలు

24 ఏళ్ళుగా గుండెకాయలో వున్న తుపాకి గుండు

వెర్డులోవిస్క్ నివాసియైన పావెల్ కజ్జాన్ అనే ఆయన గుండెకాయలో 24 ఏళ్లుగా ఒకతుపాకిగుండు వుంది. ఇన్నాళ్ళూ ఆయన మామూలుగానే తిరుగుతున్నారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆ తుపాకి గుండు కజ్జాన్ గుండెకాయ యొక్క కుడి జఠరికలో దూరింది. దాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స చేస్తే ప్రమాదమని వైద్యులు భావించారు. అందుచేత వారు దానిని అలాగే వదిలేసి, ఆయనను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ వస్తున్నారు, ప్రమాద చిహ్నాలు కనబడిన వెంటనే శస్త్ర చికిత్స చేయడానికి సిద్ధముగా వుంటున్నారు. ఆశ్చర్యకరమైన సంగతి ఏమంటే ఇంతవరకు శస్త్ర చికిత్సకు అవసరం పర్వడలేదు. వైద్యచరిత్రలో ఇదిఒక అపూర్వమైన విషయం.

పుప్పి పళ్లు

ఈ భూగోళంమీద యెక్కువగా వ్యాపించివున్న వ్యాధులలో పుప్పి పన్ను ఒకటి. సూటికి 90 మందికి అది వస్తుంది. దాన్ని పూర్తిగా నివారించే సాధనమేది ఇంతవరకు కనిపెట్టబడలేదు.

శరీర వ్యాపారం సరిగా జరగకపోవడం వల్ల, మాంసకృత్తులలోపించడంవల్ల ఆ వ్యాధి సంభవిస్తుంది. ఆరోగ్యంగావున్న దంతాలతో పోల్చి చూస్తే పుప్పి పళ్ల లో 50 శాతం మాంసకృత్తులు మాత్రమే వుంటాయి.

విటమిన్ బి-1 లోపంవల్ల కూడా పుప్పిపళ్లు కావచ్చు. ఖిడిపిల్లల పైజరిపిన పరిశీలనల ప్రకారం మాంసకృత్తులు, విటమిన్ - బి - 1 ఎక్కువగా ఇస్తే పుప్పి పళ్ళు తగ్గిపోతున్నాయి.

రోగులకు కొత్త పరుపు

ఎక్కువ కాలం పడకలోనే వుండవలసి వచ్చే రోగులకోసం కొత్తరకముగాలి పరుపు ఒకటి రూపొందించబడింది. దానిపై ఇప్పుడు వైద్య పరీక్షలుజరుగుతున్నాయి. ఆ పరుపులో దూరి బరువు ఆటోమేటిక్ సాధనాల ద్వారా గాలి నింపబడుతుంది. రోగి బరువును బట్టి, అతడు ఎటువైపు తిరిగితే అటువైపునకు పరుపు దించుకొని పోతుండా లోపలనుండే గాలిని సరిపడ వుండేటట్లు ఆ ఆటోమేటిక్ సాధనాలే చూస్తూ వుంటాయి. ఈ పరుపును ఉపయోగించడంవల్ల రక్త వాళాలు ఒత్తుకు పోవడం జరగదు. శరీరానికి ఒక విధమైన మాలీసుకూడా జర్గుతూ వుంటుంది.

రక్తం గడ్డకట్టడంవల్ల వచ్చే వ్యాధులకు మందు

ప్రకృతి సిద్ధంగానే రక్తానికి త్వరగా గడ్డకట్టుకునే లక్షణం వుంది. అది లేకపోతే, కత్తిగాట్ల మూలముగానూ, ఇతరప్రాణు తగిలే గాయాల నుండి స్రవించే రక్తం ప్రాణానికే ముప్పు తెచ్చి పెట్టవచ్చు. అయినప్పటికీరక్తానికున్న యీ గడ్డ కట్టుకునేశక్తి ఎక్కువగా వుంటే అదికూడా ప్రాణాపాయకరమే. దానివల్ల శరీరంలో రక్త ప్రసారం సాఫీగాజరగక, అవరోధాలు ఏర్పడి మాదాలు సంభవించవచ్చు.

అలాంటి వ్యాధులను నివారించడానికి, నయం చేయడానికి చాలా మందులు వచ్చాయి. అలాంటి వాటిలో ఇటీవల కనిపెట్టబడిన కొత్తమందు పేరు ఓమెఫిన్. అందుకోసం ఇంతవరకు ఉపయోగింపబడే ఇతర మందులకంటె ఇది త్వరగా పనిచేస్తుంది. అత్యంతముఖ్యమైన మరో లక్షణం ఏమిటంటే అది మత్తును కలిగించదు. దాన్ని వాడటంవల్ల ఇతర దుష్ఫలితాలు ఏమీ కలగవు.

లారీ క్రిందపడి బాలిక దుర్మరణం

జనగామ, జులై 27

స్థానిక వర్తకులొకరికి సంబంధించిన ఒకలారీ గుంటూరునుండి సరుకు నింపుకొని జనగామకు వచ్చుచుండగా నెహ్రూ పార్కువద్ద ఒక బాలికను ఢీకొన్న ప్రమాదంలో ఆబాలిక చనిపోయింది. ఈబాలిక చిల్లర దుకాణమునకు పోయివస్తున్నది. 24వ తేదీ వాడు ఈదుర్ఘటన జరిగింది.

పోలీసులు ప్రయివరును అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

లేఖావళి

విశారద పండితులు

ఆర్యా

ఈమధ్య తెలుగుదేశమున నేర్పడిన తెలుగు పండితుల కొరతను తీర్చుటలో ఆంధ్రసారస్వత పరిషత్తు అత్యధిక ప్రముఖపాత్ర వహించినందుకు మిక్కిలి ముదావహము.

పండితుల కష్టనిష్ఠురములు దృష్టియందుంచుకొని మిక్కిలిసౌకర్యములు కలిగించుచున్నందుకు ప్రభుత్వమువారు అభినందనీయులు. కాని "విశారద" డిప్లొమా (పూర్వోత్తర భాగములందు విజయ మొందినవారిని) కలవారిని, బి,ఓ,యమ్,యస్, నెం 112 ద్వారా 70-100 స్కేలులో తెలుగు పండితులుగా నియమించుటకర్హులని ప్రకటించుట అన్యాయము.

పరిషత్తుపక్షమున నిర్వహించే "విశారద"పరీక్షముంచి భాషాపరిజ్ఞానం కలవారిని సునిశితముగా పరీక్షించునట్టి ఉన్నతస్థాయికి చెందినదనుటలో సందేహము లేదు. ప్రాంతములు వేరైడిప్లొమాలు వేరయినంత మాత్రమున మనము శంకించనవసరములేదు. మరి కొంతమంది విశారద పండితులు సవరించిన వేతనము లింతవరకు పొందకాలక మిక్కిలి తక్కువ వేతనములతో యమయాతనలనుభవించుచున్నారు.

కాన ప్రభుత్వమువారు ఈ విశారద పండితులయొక మిక్కిలి సానుభూతిని చూపెట్టి పూర్తి విశారద డిప్లొమా కలవారికయినను స్కేలింగు పొందని పండితులకిచ్చే 100-185స్కేలునిప్పించి సవరించిన వేతనములు, కరువుభత్యములు పొందే ఏర్పాటు కావించినచో పండితుల కొరతను దీర్చుటకు వారిని ప్రోత్సహించినవారమగుటయే గాక, ఎందరోమంది విశారద పండితులకు మిక్కిలి మేలుచేకూరగలదని ఆశించుచున్నాను. అందుకు ఆంధ్రసారస్వత పరిషత్తువారు, తెలంగాణ పండితులు శ్రద్ధ వహించి దేశమున తెలుగుపండితుల కొరతలను తీర్చుదరి అశించుచున్నాను. ఇట్లు

కె ఎల్. నారాయణమూర్తి

(తెలుగు పండితు)

కాకినాడ

తీవ్రమవుతున్న కిరోసిన్ కొరత

ఆర్యా!

కొద్ది రోజుల నుండి హైదరాబాద్ నగరంలో కిరోసిన్‌కు కంట్రోలు ధరను ప్రభుత్వం నిర్ణయించిన కారణముగా వెంటనే అది కనిపించకుండా అదృశ్యమైపోయినది. కాని చాలా చోట్ల రు. 8-25 లకు అమ్మవలసిన డబ్బా బ్లాక్ మార్కెటులో రు. 18 ల నుంచి క్రమంగా రు. 18/-ల వరకు అమ్మబడుచున్నది. అది అయినాఎంతో వినయవిధేయతలను కనబరచి, వర్తకులకు విశ్వాసము కలిగినవ్యక్తే దొరుకుచున్నది. ఈ విషయం బాధ్యతగల ప్రభుత్వాధికారులకు తెలియనిదికాదు.

జూన్ 1 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొంత వారివారి స్థాయిని బట్టి జీతాలు పెరిగాయి. ఇంతలోనే కిరోసిన్ కొరత, రు. 7-25 కు అమ్మేటన్ను రు. 8-25 లు గా కంట్రోలు ధర నిర్ణయమై అదే బ్లాక్ మార్కెటులో రు. 18/-లకు కొనవలసి వచ్చినప్పుడూ, కొద్దిగా జీతాలు పెరిగినవారికి ఆ పెరుగుదల మొత్తం ఒక్క కిరోసిన్ కొనటంలో నేమారించిపోగలదు. లేదా వంట వ్యవహారాలకు కిరోసిన్ వాడడం తగ్గించి, బొగ్గుగాని, వంట చెరుకు గాని వాడుకుందామన్న ఆ వర్తకులు కూడా కిరోసిన్ కొరత వ్యవహారం చూచి తమవద్ద వున్న బొగ్గు, కట్టెకు విపరీతంగా ధర పెంచివారు. కాగా ప్రభుత్వం ఎంతో కాలం ఆలోచించి, ఆలోచించి ప్రభుత్వోద్యోగులకు (చేసిన సహాయం) పెంచిన వేతనంవల్ల కలిగిన ఫలితం "హళ్ళికిహళ్ళి-సున్నకు సున్న"గా కనబడుచున్నది. విపరీతస్థితి ఇలావున్నప్పుడు పైవేటు పనులపై జీవించేవారు ఎలా ఈధరలను భరించగలరో, భరించుకున్నారో, విచారించే ప్రభుత్వం ఉన్నదా? లేదా? అనిపిస్తున్నది. ఇట్లు

హైదరాబాద్ పిదత్తాత్రేయరావు

27-7-1965

హెచ్. ఎస్. సి. తెలుగుగైడ్లు

ఆర్యా!

హెచ్.ఎస్.సి. కై మార్కెట్‌లో అమ్మబడుతున్న ఒక గైడును మా పిల్లవాడుకొని చేవడం అదినేను చూడటం తటస్థించినది. అది అయిదు గురు పండితులచే తయారుచేయబడినట్లు దానిపై వ్రాయబడియున్నది. దానితోబాటు ముగ్గురు పండితులగైడు మరొకటి చూపించాడు మావాడు. మొదటి అయిదుగురు పండితుల గైడులో అచ్చు తప్పులమాట అటుంగా రచయితల అపాండిత్యంవల్ల అందులో వున్నతప్పులు కోకొల్లలు. ఉదాహరణకు కొన్నిమాత్రం చూపిస్తున్నాను.

(1) హెచ్. ఎస్. సి. తెలుగుతో 'ఉత్తరగోగ్రహణము 2 వ పాఠము గైడులో - కవిశాలాదికము అనుశీర్షికకింద "ఉత్తర గోగ్రహణము" అంధ మహాభారతమునందలి శాంతి పర్వము తృతీయాశ్వాసమునుండి ఈ పాఠ్యభాగము గ్రహింపబడెను. దీనికి పలిక రోమములను మూపిక మార్జాలముల సంవాద ప్రకారమనియుపేరు. ఈ సంవాదము మూలమున మానవునకు బతుకుదెరువు తిక్కనార్యుడు నేర్పుచున్నాడు' అని రచయితల వ్యాఖ్యానమున్నది. ఆ పై రచయితలగు పండితులు. భారతమును ఎరుగరని దీనివలన తెల్లమగుచున్నది.

(2) ఉదా:- 'మారీచుంగని-ప్రకృత్యుత్పత్తికసంధి' యట ఈ కొత్తసంధి యెక్కడిదో వారే చెప్పవలయును. (పుట 41).

(3) ఉదా:- "లంకేశ్వరుడు-బహువ్రీహి" యట (45 పుట).

(4) ఉదా:- 'ధరణిపతి - బహువ్రీహి' యట (పుట 46).

(5) ఉదా:- శిరంబుమూర్కొని - (అర్థము) - తలపైదలయుంచి' యట (పుట 61).

(6) ఉదా:- అమ్మనుజ- 'ద్విగుసమాసము' అట (పుట 87). యిట్టివి ఆ పైగైడులో తప్పుల తడికల కుప్పా హరణముగా పేర్కొనవచ్చును.

ముగ్గురు పండితులువ్రాసిన గైడ్‌లోని ఉత్తర గోగ్రహణ దుర్యోధనేట అంధనాయక శాతకం మొదలగు పాఠముల వ్యాఖ్యానములు మక్కికి మక్కీగా ఐదుగురు పండితులు వ్రాసిన గైడ్‌లో కాపీస్తున్నవి.

ఇందలి భాషా పాండిత్యమునకు కొన్ని మచ్చుతునకలు:- 1. పుతకాలనేదేని శాస్త్రమునందొక పద్యమునకు (పుట 75) సలక్షణభాష నెరిగిన పండితులు "పుతకాలనేదేం" అని వ్రాయరనుట పండితులకే యెరుక!

2) దృఢతను ప్రాణము(అర్థము)-దృఢమైన తనుప్రాణము' (పుట 87) ఇది ఏమిటో పిల్లలకు భాషా మార్గదర్శకము కావలసిన 'గైడు' ఇట్టి అపాండిత్యముతోడను, గ్రంథ చౌర్యముతోడను మూర్తీభవించి విద్యార్థులకెంత చెరుపు చేయునో తెల్పుటయే నా యుద్దేశము.

హైదరాబాదు ఇట్లు

24-7-64 ఒక భాషావేత్త

కోరట్లలో కిరసనాయిల్ కొరత

ఆర్యా!

కరీంనగరం జిల్లా మెటుపల్లి శాఖ బాకు కోరట్ల వ్యాపార కేంద్రము. ఇచ్చట కిరసనాయిల్ దొరకక ప్రజలకు చాల యిబ్బంది కలుగుచున్నది. నిల్వయున్న వ్యాపారస్తులు చీటి బజారులో వాల్లు గ్యాలనులకు 18-00 రూ॥ చొప్పున అమ్ముచున్నారు. కావున ప్రభుత్వ అధికారులు తగు చర్య గైకొనగలరని కోరుచున్నాను.

ఇట్లు

ఆమందు శంకరయ్య

సర్పంచ్ అంబారిపేట

అంబరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల

ఆర్యా!

అంబరుపేట ఉన్నత పాఠశాలలో బాలబాలికల నుండి 5, 6 మాసముల ఫీజు ముందుగా చెల్లించవలయునని నిర్బంధము చేయుచున్నారు. అంతేగాకుండా త్వరగా ఫీజుచెల్లించకపోతే తరగతులనుండి బయటకు పంపించి, ఫీజుకట్టుంది బడికి రావలదని నిర్బంధం చేయుట అసందర్భముగా నున్నది. పరదేశ సంవత్సరారంభమున కాలుర తల్లిదండ్రులు పుస్తకములకై, బట్టలకై ఖర్చుచేయవలసి యుండును. తల్లిదండ్రులు ధనవంతులు కానప్పుడు వారి కష్టనష్టములు వేరేచెప్పనవసరంలేదు. జీతాలేవరిగా దొరకని పరిస్థితులలో నున్నవారికి ఒకేసారి 5, 6 మాసముల ఫీజు చెల్లించవలసివచ్చిన వారేమిచేయగలరు. దినదినం ఒకగడముగా గడుపుచున్న ఈ పేద ప్రజానీకానికి ఫీజుకట్టిన సరిపోదు గదా! పుస్తకములు గూడ ముఖ్యమయినటు వంటివి. పుస్తకములకు పాఠ్యాన్యత నివ్వక ఫీజులకే ప్రాధాన్యత నొసంగుట తగునా? ఆ చెల్లించవలసిన ఫీజును సులభపద్ధతిలో యేర్పాటుచేసిన తల్లిదండ్రుల కష్టములను తొలగించిన వారగుదురు.

ఇట్లు

పి. వెంకటేశం

ఆటంబాంబు పిచ్చి సుకర్నోకు వ్యాప్తి

జకార్తా, జులై 27

"జాతి స్వాతంత్ర్యం కేవలం ఏదో కానుక వంటిది కాదు. అవసరమైతే దాన్ని ఆటంబాంబులతోనైనా పరిరక్షించాలి" అని ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ అహ్మద్ సుకర్నో పేర్కొనించాడు.

కాను స్థాపించిన ఇండోనీషియా జనసమితిస్థాపక సమావేశంలో మాట్లాడుతూ సుకర్నో ఈమాట మొన్నఅనడమే కాదు, అంతకుకితంరోజుకూడా పశ్చిమ జావాలోని బాండుంగ్‌లో జరిగిన ఒక ముస్లిం సమావేశంలో కూడా అన్నాడు. "భగవదభిప్రాయమే అలా ఉంటే, ఇండోనీషియా త్వరలో వేస్వంతంగా ఆటంబాంబు తయారు చేస్తుంది. కాని దాన్ని రక్షణకు తప్ప దురాక్రమణకు వాడదు"అని సుకర్నో పేర్కొన్నాడు.

.....

రామచంద్రాపురంలో బాలానంద శాఖ

హైదరాబాద్, జులై 27

భారత విద్యుచ్ఛక్తి కార్మికసంఘ పరిశ్రమల సంస్థ వద్ద ఈ సంస్థ నిర్బంధి వారి పిల్లల నిమిత్తం శ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరుపబడిన సమావేశంలో శ్రీ న్యాయపతి రాఘవరావు బాలానంద శాఖకు ప్రారంభోత్సవం జరిపారు

తన ప్రారంభోపన్యాసములో శ్రీ రాఘవరావు పిల్లలలో విజ్ఞానశాస్త్ర పరిశోధనా దృష్టి నవీన కల్పనా శక్తి పెంపొందింపవలెనని వక్కాణించారు. పిల్లలకు సులభ గ్రాహ్యముగాను, జ్ఞానాభివృద్ధిని కలుగజేయు పద్యగద్యములను వ్రాయునట్లుగా ఆయన రచయితలను కోరారు. ఈ సంస్థకు చెందిన బాలానందం శాఖకు పిల్లలకొరకై ప్రత్యేకించి వ్రాయబడిన పుస్తకములను, బొమ్మలను కాను సప్లయి నియగలనని ఆయన చెప్పారు.

శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షోపన్యాసములో పిల్లలలోని నిగూఢశక్తులను పరిశోధించి వాటిని ఉత్తేజపరచి క్రమబద్ధముచేసి వారిని చక్కటి భావి పౌరులుగా తయారు చేయవలెనని ఉద్ఘాటించారు రేడియో అన్నయ్యను అభినందిస్తూ కొన్ని పద్యములను ఆయన చదివారు.

శ్రీ వి మార్కండేయులు ఈ సంస్థ బాలానందం శాఖకు ఒక ప్రత్యేక పుస్తక భాండాగారమున్న కాగుండనని సూచించారు.

అనంతరం పూర్వము పక్ష కన్వీనరు శ్రీ ఎ. లక్ష్మణరావు, చోటాలానంద శాఖ పిల్లలు సాధ్యమైనంత త్వరలో అఖిల భారత రేడియో కార్యక్రమములలో పాల్గొనుటకు అవకాశము కలుగజేయవలెనని అభ్యర్థించారు. శ్రీ వి వెంకటేశ్వరరావు కార్యదర్శిగా ఎన్నుకొంటి. కార్య నిర్వాహక సంఘమును ఏర్పాటు చేయుటకు ఆయనకు అధికారమివ్వబడింది.

శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి వివిధ శాఖలలో పిల్లలచే సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసింది. శ్రీ ఎ. రఘువాధరావు వందన సమర్పణ చేశారు.

చేయుట అసందర్భముగా నున్నది. పరదేశ సంవత్సరారంభమున కాలుర తల్లిదండ్రులు పుస్తకములకై, బట్టలకై ఖర్చుచేయవలసి యుండును. తల్లిదండ్రులు ధనవంతులు కానప్పుడు వారి కష్టనష్టములు వేరేచెప్పనవసరంలేదు. జీతాలేవరిగా దొరకని పరిస్థితులలో నున్నవారికి ఒకేసారి 5, 6 మాసముల ఫీజు చెల్లించవలసివచ్చిన వారేమిచేయగలరు. దినదినం ఒకగడముగా గడుపుచున్న ఈ పేద ప్రజానీకానికి ఫీజుకట్టిన సరిపోదు గదా! పుస్తకములు గూడ ముఖ్యమయినటు వంటివి. పుస్తకములకు ప్రాధాన్యత నివ్వక ఫీజులకే ప్రాధాన్యత నొసంగుట తగునా? ఆ చెల్లించవలసిన ఫీజును సులభపద్ధతిలో యేర్పాటుచేసిన తల్లిదండ్రుల కష్టములను తొలగించిన వారగుదురు.

ఇట్లు

పి. వెంకటేశం

ఇంధనముగా వేరుసెనగపై గుల్ల

మనదేశపు మానెగింజలలో వేరుసెనగ ప్రధానమైనది. సాలీనా వేరుసెనగ ఉత్పత్తి సుమారు 50 లక్షల టన్నులు. వేరుసెనగ గింజలను ఆహారముగాను, నూనెతీయడానికి విస్తృతముగా ఉపయోగిస్తున్నారు. కాని, మొత్తంకాయలో 20నుండి 40శాతం బరువుకు దే పైగుల్లను సునంపరితైన పద్ధతిలో ఉపయోగించుకొనడంలేదు. కొన్ని ప్రాంతాలలోమాత్రం తగుల్లను వంట చెరకుగా ఉపయోగిచుతున్నారు.

వేరుసెనగ కాయలపై గుల్లను ఒలిచే కర్మాగారాలలో నీటిని మరిగించడానికి లేరుసెనగకాయలపై గుల్లను ఉపయోగిస్తున్నారు. మూడు టన్నుల వేరుసెనగగుల్ల ఒక టన్ను బొగ్గు ఇచ్చే వేడినిస్తుందని అంచనా వేయబడింది అందుచేత వేరుసెనగకాయల గుల్ల ఇంధనముగా బాగా పనికివస్తుందనడంలో సందేహంలేదు.

1963-64లో మనదేశంలోఉత్పత్తి అయిన వేరుసెనగకాయలు 5207 లక్షల టన్నులు. సూటికి 25 వంతుల చొప్పున గుల్లను అంచనావేస్తే మనకు లభించే గుల్ల 18 లక్షల టన్నులు అవుతుంది. కాని,

మనదేశములో ఉత్పత్తి అవుతూన్న వేరుసెనగ కాయలలో ప్రధానమైన కొన్నిటిని ప్రత్యేకముగా పరి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు; అయితే ఈ విధముగా ఎగుమతి అవుతూన్న కాయలు చాలా తక్కువనినిచెప్పాలి. తక్కినవంట అంతా మనదేశములోనే ఉపయోగించబడుతూంది. మన మొత్తం పంటలో సూటికి 80వంతులు నూనె తీయడానికి ఉపయోగింపబడుతూంది.

వేరుసెనగ గుల్ల ఉపయోగాలు ఎరువుగా

వేరుసెనగ గుల్ల వెంటనే చిరిగి నేలలో కలిసిపోదు కనుకకంపోస్టు ఎరువుగా తయారు చేసినా దీనిని వాడటం కష్టమే. కాని పరిపక్వ పంచే బరువైన నేలలకు, ముఖ్యముగా నేలగుల్ల కారడానికి, దీనినిఉపయోగిస్తారు. పాలిచ్చే ఆవులకు కూడా బాగా దంపిన వేరుసెనగ గుల్లపొట్టు తవుడు, చిట్టు మొదలయినవాటితో కలిపి పెట్టవచ్చును.

వస్త్రములు మొదలయిన వాటిని తెల్లగా చేయడానికి 'యాక్టివేటెడ్ కార్బన్'ను తయారు చేయడానికి వేరుసెనగ కాయల గుల్లలు మంచి ముడిపదార్థముగా పని చేస్తాయి ఈ గుల్లల ద్వారా తయారైన 'యాక్టివేటెడ్ కార్బన్' మేలు రకపు ఇతర కర్బనములవలెనే వస్తువులను తెల్లగా చేసే గుణాన్ని కలిగి వుంది. చమురులు, చక్కెరలు, ఔషధములలో రంగు తే

చెట్టెక్కి మరణం

ఖింగల్, జులై 27

ఖింగల్ (నిజామాబాద్ జిల్లా)కు సమీపమున 8 మైళ్ళ దూరములోగల సికింద్రాపురము అనే గ్రామములో 55 సంవత్సరముల ముదుసలి చెట్టుపైనవే మరణించినాడు.

మామూలుగా ఈతను కల్లు గీయటకుగాను కాటి చెట్టు ఎక్కి అక్కే మరణించినాడు. పగలు 12-00గంటకు చనిపోయిన ఈ వ్యక్తిని 8 గంటలకు ప్రాంతములో దారిన నడిచేవారు కనుగొన్నారు.

యుగోస్లావియా దీనారు ధర తగ్గింపు

బెల్‌గ్రేడ్, జులై 28

దీనారు ధరను మార్కుకు 63.66 పాళ్ళు తగ్గించటానికి యుగోస్లావియా నిశ్చయించింది.

వచ్చే సోమవారంనుండి అమలులోని కొచ్చే ఈకొత్త నాణెపు మారకము రేటు ప్రకారం, ఒక్క అమెరికా డాలరుకు 1,250దీనార్లు వుంటుంది. ప్రస్తుతం అమలులోవున్న రేటు డాలరుకు 750దీనార్లు.

కుండా చేయడానికి ఈకర్షణముబాగా ఉపయోగిస్తుంది. వీటినుండి ఇంధనపు వాయువుకూడా తయారు చేయవచ్చును. 100 కి లో॥గ్రాముల గుల్లలతో 10 లీటర్ల మద్యసారము తయారు చేయవచ్చును. బిరడాలకు పనికి వచ్చే బెందును తయారు చేయడానికి కూడా ఇవి పనికి వస్తాయి. పెయింట్లోన్ పొరను తయారు చేసే రసాయనికపు గుజ్జులు వేరుసెనగ గుల్లల నుండి తయారు చేయవచ్చును. గృహ నిర్మాణానికి పనికి వచ్చే గట్టి త

జులై నుండి గొప్ప తగ్గింపు అమ్మకం

అసలు సిల్కు చీరెలు, కంచి, ధర్మవరం, బెనారస్, బెంగుళూరు, అరణి సిల్కు చీరెలు మాత్రమే మునుపటికన్న ఎక్కువ తగ్గింపుతో అనేకరకాలు ఎన్నుకొనే నదవకాశం

15% నుండి 25% తగ్గింపు

బెజుగం వెంకయ్య

బట్టల వ్యాపారస్తులు

కింగ్స్‌వే, సికింద్రాబాద్ .... ఫోన్: 72848

Confidence.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

దిగువ సుదాహరించిన పనికి 12-8-65 గురువారం మధ్యాహ్నం 13-0 గం. వరకు నిర్ణీత ఫారములలో పర్సంటేజ్ పద్ధతులపైన సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	అంచనా సెక్యూరిటీ ధరావతు మొత్తం	ఖరీదు డిపాజిట్	పైకం డిపాజిట్
మౌలాలిలో న్యూ టౌన్‌షిప్ యార్డు ఏర్పాటు "పనికి సంబంధించిన (2 సెంట్లు × 1200' × 25') టౌన్‌షిప్ ప్లాట్‌ఫారం పైన కవర్ వేయుట.	రు. 2,80,000/-	రు. 1,150/-	రు. 4,600/-	రు. 5,750/-

ఇతర వివరములు, టెండర్ ఫారం ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు మాత్రమే) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండర్ నోటీసు

ఖాళీ, వైట్, బ్లూడీజిల్, సర్టిఫైడ్ మరియు క్లీనింగ్ క్లాత్ సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కోరబడు పూర్తి వివరములు ఖాళీ టెండరు ఫారంపెంట అతవరుచబడును.

ఖాళీ టెండర్ ఫారము, పర్చేజ్ ఆఫీసర్ (జనరల్) ముషీరాబాద్, హైదరాబాద్ నుండి రు. 5/- చెల్లించి 2-8-65 నుండి 20-8-65 మధ్యన పొందవచ్చును. సీల్డు టెండర్లు 24-8-65 మధ్యాహ్నం 14-30 గంటలకు పైవారికి పంపవలెను. అట్టివి అదేరోజు సా॥ 15-0 గం. తెరువబడును. టెండరు చార్జు లేక వారి ప్రతినిధులు టెండర్లు తెరచే సమయములో హాజరుకావచ్చును.

వి. పి. రామారావు, బి. ఎ. ఎస్.,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
ముషీరాబాద్ / హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పబ్లిక్ వర్క్స్ ప్రాజెక్టు శాఖ

నాగార్జున సాగర్ ఎడమ కాలువ

టెండర్ నోటీసు

నాగార్జున సాగర్ ఎడమ కాలువకు సంబంధించిన యీ క్రింద ఇవ్వబడిన పనులకై రిజిష్టర్డు కాంట్రాక్టరులనుండి మరియు యింజనీరింగు సంస్థలనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు, టెండరు పట్టికలు, ప్లానులు మొదలగునవి, పబ్లిక్ వర్క్సుశాఖ, సూపరింటెండింగ్ యింజనీర్ నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్ కార్యాలయము. జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా తేది 10-8-65 నుండి 21-8-65 వరకు ఆఫీస్ వేళలలో ఉదయము 11 గంటల నుండి సాయంత్రము 4-30 గంటల వరకు క్రింద సుదాహరించిన పనుల తెరువుగా నుండు మూల్యము పే ఎండ్ ఎకౌంట్సు, ఆఫీసర్ మిర్యాలగూడ, నల్లగొండజిల్లా పేరున ఒక బ్యాంక్ డ్రాఫ్టు రూపములో చెల్లించి పొందవలయును.

టెండరు పత్రములు కోరుచు వచ్చే దరఖాస్తులు, పై కార్యాలయమునకు 5-8-65 తేదీలోగా చేరవలయును.

నోటు:- బ్యాంక్ డ్రాఫ్టులు లేకుండా వచ్చు దరఖాస్తులు నిరాకరించబడును.

టెండర్లు తేది. 26-8-65 సా॥ 3 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును.

క్ర. సం.	పని వివరము	ధరావతు ధనము	పనిపూర్తి కాలపరిమితి	టెండరు పత్రము యొక్క విలువ	కాంట్రాక్టు పద్ధతి
	నాగార్జునసాగర్ ఎడమకాల్వ యొక్క 18వ బ్లాకులోని ముక్కాల బ్రాంచ్ కాలువ త్రవ్వుట.				
1.	చైను 650.50 నుండి చైను 722.68/728.06 వరకు.	4,800/-	15 నెలలు	రు. 10/-	లంప్‌సమ్
2.	చైను 722.68 / 728.06 నుండి చైను 788.90 వరకు	2,450/-	12 ,,	,,	,,
3.	చైను 788.90 నుండి చైను 842.50 వరకు.	3,150/-	12 ,,	,,	,,
4.	చైను 842.50 నుండి చైను 964.96 వరకు.	4,200/-	15 ,,	,,	,,

టెండర్లు యివ్వదలచిన వారు ఈ క్రింద వివరించబడిన పత్రములను దాఖలు చేయవలయును.

1. ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్.
2. టెండర్లు యివ్వదలచిన వారి వద్ద పనిచేయుచున్న యంత్రముల పట్టిక.
3. ఇది వరలో పూర్తిచేసిన పనుల పట్టిక వాటి మూల్యము. మరియు గడువు.
4. టెండరు యివ్వదలచిన వారివద్ద పనిచేయుచున్న సాంకేతిక నిపుణుల పట్టిక.

నోటు:- టెండరుకై చెల్లించిన మూల్యము ఎట్టి పరిస్థితులలోనైనను తిరిగి యివ్వబడదు.

వి. వి. నరసింహస్వామి
సూపరింటెండింగ్ యింజనీర్,
నాగార్జునసాగర్ ఎడమ కాలవ, జగ్గయ్యపేట.

గోలకొండ గ్రంథాలయము నుండి

అమెరికన్ సాహిత్యం

మూలం: మార్కస్ కన్‌లిఫ్

అనువాదం: యస్. వి. జోగారావు

పుటలు: 524 వెల: 6-50

ప్రచురణ: యం. శేషాచలం అండ్ కంపెనీ మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాదు

ప్రతిదేశ సాహిత్య చరిత్ర ఆ అక్కడి భౌగోళిక, చారిత్రక, సామాజిక పరిస్థితులను ప్రతిబింబించి, ఆ ప్రజల స్వభావాలను, వారు జీవిస్తున్నప్పటి కాల ప్రభావాలను కూడా అక్షర రూపంలో తెస్తుంది. సరిగ్గా అలాంటి స్థితికలోనైన అమెరికా సాహిత్యము ప్రాదుర్భవించింది. ఇతర దేశాల నుండి ఇతర భాషల ఆచార వ్యవహారాల ప్రజలు అమెరికాకు వలసవచ్చి అక్కడ తమతమ అదృష్టాన్ని వెతుక్కోడము ప్రారంభించారు. మొదట్లో బిటిషు, స్పానిషు, ఫ్రెంచి, డచ్చి మొదలైన దేశాల ప్రజలు ధనాశతోనే వచ్చారు. ఇక్కడ ఎన్నో సంఘర్షణలకుగురై లదొక్కుకోగలిగారు. అప్పుడు వారికి తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలనే భావనప్ప సృజనాత్మక కృషికి ప్రయత్నించాలనే ఆలోచన రాలేదు. సహజంగానే వారు తమ తమ పూర్వ దేశాల సాహిత్యాలను దిగుమతి చేసుకొని కాలక్షేపానికి నియోగించుకునేవారు. ఆ తర్వాత క్రమంగా అమెరికాలోని వలసలలోని ప్రజలు విభిన్న సంఘర్షణలలో అనుభవాలను పొందినదో వ్రాయడం ప్రారంభించారు.

1607 నుండి ఉత్తర అమెరికాలో జేమ్సుటౌనులో ఆంగ్లేయులు జండా పాతిన కాలము నుండి ఇప్పటివరకు విభిన్న స్థాయిలలో అమెరికా సాహిత్యము క్రమానుగతితో అభివృద్ధి చెందింది.

అప్పటి అక్కడి ఆంగ్లేయులకు ఎంతసేపటికీ తమ మాతృదేశం బిటన్ పైననే కన్నువుండేది కాని తమ వలస భూమిలో తమ సొంత సాహిత్యాన్ని సృష్టించుకోవాలనే కాంక్షవుండేదికాదు. తత్ఫలితంగా బిటిషు రచయితల రచనలే ఓడలపై ఉత్తర అమెరికాకు వచ్చేవి. అమెరికాలోని బిటిషు ప్రజలలో కొందరు ఆ రచనలకు అనుకరణలుచేసి, యథాతథంగా తమ పేరుపై వ్రాసుకొని పునర్ముద్రణలు సాగించేవారు. ఎంతసేపటికి సంపద, వ్యవస్థ రేకాటనం, రక్షణ, ఉత్పత్తి, సమృద్ధి ఇవే అనాటి ప్రముఖ విధులు వారికి. ఎవరికి దొరికింది వారు జాగ్రత్తపరచుకోవాలనే ప్రయత్నం.

1776 లో స్వాతంత్ర్య ప్రకటనతో సొంత సాహిత్యం ఆవిర్భవించడము మొదలైనది

మార్కస్ కన్‌లిఫ్ అమెరికా సాహిత్య చరిత్రను అనాక్రమణముగా, మంచి వ్యావహారిక శైలిలో రచించాడు. ప్రతి అధ్యాయం పూర్వార్ధంలో సంక్షిప్తంగా ఆయారచయితల గురించి ప్రధానమైనఅంశాలనుఇచ్చాడు ఆ తర్వాత సవివరంగా వారి వారి జీవిత గమనంతోపాటు, వారిపయి వచ్చిన ప్రభావాలతోపాటు, వారి సాహిత్య సృజనను వివరించారు. ఆయా రచయితల రచనలను అంతర్గత ఉద్దేశాలను, శైలి ఇంకా ఇతర విశేషాలను సవివరంగా చెప్పకపోయారు. వారి వారి రచనల నుండి ముఖ్యమైన వాటిని ఉటంకించి అమెరికా సాహిత్యాన్ని ఈ ఒక్క గ్రంథంలో ఒకవిహంగమ దృష్టితో చూచేలా అవకాశము కల్పించారు.

బామింటన్ ఇర్వింగ్, కూపర్, పో, ఎమర్సన్, థోరో హాథార్నీ, మెల్విల్ విటమిన్, లాంగ్‌ఫెలో ఆ తర్వాత ప్రముఖ ఆధునిక అమెరికా వచనా రచయితల, నాటకరచయితల, కవుల గురించి వ్రాశారు. చివరి అధ్యాయములో సమకాలికసాహిత్యాన్ని స్థాలీపులాకంగా చర్చించారు.

అమెరికాసాహిత్యకారులలో ఆరుగురికి పైగా నోబుల్ బహుమానము వచ్చిందంటే 19వ, 20వ శతాబ్దాలలో అమెరికా ఆధునికసాహిత్యం సాధించిన అద్భుతప్రగతిని ఊహించవచ్చును.

ఇక శ్రీ యస్ వి. జోగారావు అనువాదం సంగతి చాలా చెప్పవలసి వుంది. వారు శ్రద్ధతో జాగ్రత్తవహించి వుంటే అనువాదం వారుఅనుచినట్టుగా మంచి వ్యావహారిక భాషలో సాగేది. కాని జోగారావుగారు అనువాదాన్ని మూలరచయిత శైలిలాగానే మంచి వ్యవహారభాషలో, శైలిలో వ్రాయాలని సంకల్పించి తమ పాండిత్య ప్రకర్షవల్ల చాలాచోట్ల అనువాదాన్ని కృతకంగా మార్చేశారు. కొన్నిచోట్ల అనువాదంలా కాకుండా వారి రచన ఎంతో హాయిగా వుంది. సాహిత్య చరిత్రలాంటి గ్రంథాన్ని అన్వయించి చక్కగా అనువాదం చేయడము కష్టసాధ్యమైనపని. అందులో శ్రీ జోగారావు కొంతవరకే కృతకృత్యులయ్యారు. గ్రంథంలోని ఎన్నో మాటలను ఎత్తిచూపించవచ్చు-కృతక శైలికి ఉదాహరణగా. రెండుచోట్లా రచయితలకు తమ దేశము యొక్క లేక అసలు మానవ స్వభావము యొక్కలో పాల గురించి లాభము లేదు దేవులాట దేవులాడక తమ మత ఆదర్శవిదాలు సత్వర విజయము సాధించేటట్లు చెయ్యడమన్నదొక నైతికమైన బాధ్యత అయింది"

"విప్లవంయొక్క రాజకీయమైన సంగతి సందర్భాలలో మన ప్రమేయం ఎంతవరకంటే, అదికొంత సుపరిచితమైనదే, అట్టి చర్చించనవసరం లేదు"

"ఉదయ సంధ్యారాగము పూర్వ దిగ్భ్రాంతికలకు పూతలు పూయగా ఆ వెనువెంటనే కనత్కనక నీలోల హిత జలధరజాల గర్భమునుండి బయల్వెడలుచున్న భానుమంతుడు గూడెములోనున్న తగరపు గాలిపిడములపై తన మనోహర కిరణములను పడవైచినాడు"

భంగ్యంతరంగా, ప్రాయశః వ్యవహృతమైనది, అసంభావ్యతలతో, అవిచారితంగా, తత్కాత్కాలికత్వ, బృహచ్ఛీర్షిక-ఇలాంటి జటిలపదాలు వాక్యాలలో ప్రయోగించారు. పైన ఉదహరించిన కృతక అనువాదము సామాన్య పాఠకుడికి వెంటనే అర్థముకాదు. కొంతశ్రమ పడవలసి వస్తుంది. అద్భుతస్థులలో ఒకటి ప్రథమాంగ్ల కవయిత్రికి బదులు ప్రథమాంధ్ర కవయిత్రి అని వడింది జాలికాబదులు జాపికా అని, ఇంగ్లీషు మాటలను తెలుగు లిపిలో వాసేస్తుడుపొరపాటు ఉచ్చారణలకు దిగింది. టీట్ నిక్ బదులు టెట్ నిక్ అని, సాలింగర్‌కు బదులు సేనింగర్ అని ఇలాంటి తప్పుడు ఉచ్చారణలు దొర్లాయి. తెలుగు విద్యార్థులకు, పాఠకులకు రచయితలకు తులనాత్మక అధ్యయనం కోసం ఈ గ్రంథం ఉపకరిస్తుంది.

శ్రీ గోరా

(నాస్తికుని జీవిత కథ)

రచన: వల్లభనేని కాళీవిశ్వనాథం

పుటలు: 258 వెల: రూ॥ 4

ప్రచురణ: లాల్ పబ్లికేషన్స్

పుటలకు: ప్రజాప్రచురణలు ఏబారు (ఆంధ్ర)

మానవ సేవా దృక్పథంతో, జీవిత సర్వస్వం దేశానికి, తన తోడి ప్రజల సంక్షేమానికి సద్వినియోగంచేసి జీవితాంతం ఆదర్శాలలోనే తానునమ్మిన విశ్వాసాలకోసం జంకకుండా యెవరికీ లొంగకుండా ఈ ఆడంబరాలకు యీ రాజకీయాల విష వలయాలకు దూరముగా నిలుచున్న మహాపురుషుడు శ్రీ గోరా (గోపరాజు రామచంద్రరావు)

ఇరవైయవశతాబ్దం పూర్వార్థంలో దేశ ప్రజల మూఢాచారాలమీద విప్లవం లేవదీసి క్రమంగా మానసికమార్పు తీసుకరావడానికి గోరా కృషిచేశారు. కేవలం ఉపన్యాసాలతో కాకుండా, వ్రాతలతో కాకుండా జీవితాచరణతో అవిప్లవాన్ని ప్రత్యక్షంగాచూపెట్టారు. ఆ రోజుల్లో లెక్చరర్‌గా విద్యార్థులచే అమితంగా ఆదరించబడి, అధికారులచే అభిమానించబడిన గోరా తానునమ్మిన వాటికోసం వెలకు మించితము వచ్చే ఉద్యోగానికి స్వస్తి చెప్పి త్యాగంచేస్తూ వచ్చారు.

శుద్ధ క్షత్రియ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి అన్ని ఆచార వ్యవహారాలను పాటించి క్రమంగా తన మానసిక విప్లవానికి లోనై ఆ ఆచార వ్యవహారాలను ఒక్కొక్కటిగా వదులుతూ వాటన్నింటికీ మూలమైన దేవుడు అనే దానినే వ్యతిరేకించారు.

"కృష్ణా జిల్లాలో దేవుడులేని ఊరు అని అడగండి చాలు" అనేంత ఖ్యాతి సంపాదించారు.

మన దేశంలో ముఖ్యంగా హిందూ మతంలో ప్రాచీన మూఢాచారాలను వ్యతిరేకించాలంటే వాటన్నిటికి మూలమైన దేవుడి అస్తిత్వాన్ని వ్యతిరేకించాలని, దేవుడు ఒక భావన మాత్రమేనని, సామాన్య ప్రజల విశ్వాసాన్ని నిలపడానికే కాని స్వేచ్ఛతో తమ కాళ్ళపై తాము నిలుచునేటట్టు చేయదని గోరా అభిప్రాయం. దేవుడిపై విశ్వాసం కర్మకు ప్రతి అసమర్థపు పనిని అంటగట్టి, మరో శక్తిపై ఆధారపడి జానిన మన స్వతత్వానికి దారి తీస్తుందని దృఢంగానమ్మి నిరూపించారు. గాంధీగారితో చర్చించి తన సత్యాన్వేషణ మార్గం కూడా విశిష్టమైనదని ప్రశంస పొందారు.

నాస్తికత్వ ప్రచారంకోసం ఎన్నో ఆగచాట్లకు- అవమానాలకు లోనై జీవితంలో మాత్రం ఈ సంఘం కోసం ప్రయోగాలు చేస్తూ వచ్చారు ఆ ప్రయోగాలు ఇప్పటికీ వారి నిరంతర చైతన్యంతోసాగుతూనేఉన్నాయి

1940 నుంచీ నేటి వరకు ఆయన, ఆయనకుటుంబం ప్రజల హేయ సాంఘికులమీదనే ఆధారపడి వున్నారు. ఈ దారి అంతా పూలపాన్పు కాదు. మధ్య మధ్య కష్టాలను, భరదతలేమిని ఆయనతీర్చాంగాఎదుర్కోవలసివచ్చింది. అయినా జంకలేదు, నేటి వరకు వెనుకంజ వేయలేదు. అస్థిరమైన ఆర్థిక అవకాశాలు ఆయనను మరింత గట్టి పరిచాయి గాని పడలించలేకపోయాయి" అని ఈ గ్రంథ రచయిత వాస్తవాన్ని చెప్పారు.

'నాస్తికత్వం' తదితర గ్రంథాలు తెలుగు, హిందీ, ఇంగ్లీషుల్లో వెలువడి విద్యావంతులలో సంచలనాన్ని లేవదీశాయి సంప్రదాయ పునాదులను కదిలించి మానసిక మౌలిక ఆలోచనకు దోహదం కల్పించి స్వతంత్ర ఆలోచనకు పురికొల్పాయి. గోరా కొన్నేళ్ళపాటు 'సంఘం' అనే పత్రిక ద్వారాతనభావాలను ప్రచారం చేశారు.

మంత్రులు మనవోళ్లు అని నిర్భయంగా ఉద్ఘాటించి రాజకీయనాయకుల పాలకుల నిజాయితీని ప్రశ్నించారు. మొన్నటివరకు మంత్రుల నిరాడంబర జీవితాచరణకు అందోళన జరిపారు.

చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో తన కుటుంబాన్ని సహచరులను స్వేచ్ఛా పథంలో నడిపించి జాతి-మత-రాజకీయ విభేదాలు లేని సమాజ నిర్మాణానికి పునాదులు వేశారు,

ఇంతకాలానికైనా తెలుగులో విరిజీవిత చరిత్ర రావడం ప్రతివారు హర్షించదగిన విషయం శ్రీ వల్లభనేని కాళీవిశ్వనాథం సులభ సరళమైన శైలిలో ఈ జీవితచరిత్రను రచించి కృతకృత్యులయారు. గోరా గారి భావాలన్నిటితో నేను ఏకీభవించలేకపోవచ్చు. కాని వారుచేసే ప్రతిపనీ సమాజ శ్రేయస్సు కేనని అంగీకరిస్తాను. అందుకే రచయిత అభిప్రాయాలు ఏవీ పుస్తకంలో తొలబడకుండా గోరాగారి జీవితాన్ని భావాలను కార్యక్రమాలను నిజాయితీతో ప్రతిబింబపజేయాలని ప్రయత్నించాను' అని ఆ రచయిత చెప్పారు.

రచనా విధానం నవలమాదిరి సాగింది. విమర్శజోలి అపోకుండా చరిత్రను మాత్రమే వ్రాశారు ప్రతివిద్యావంతుడు చదువదగిన అత్యుత్తమ ఆదర్శపూరితమైన జీవితం.

స్వర్గీయ ఆలపాటికి శాసనసభ జోహార్లు

శ్రీ గంటి కామయ్య మృతి పట్ల సంతాప ప్రకటన: మౌనప్రార్థనతో సభవాయిదా

హైదరాబాద్, జులై 27

ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఈ ఉదయం సమావేశమై మున్సిపల్ పరిపాలనా శాఖ మాజీ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మరణానికి, తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ గంటి కామయ్య మృతికి సంతాపం వెల్లడించి ఎట్టి కార్యక్రమమూ కొనసాగించకుండానే వాయిదా పడింది.

మృతులపట్ల సంస్మరణ సూచకంగా సభ్యులంతా లేచి నిలువబడి రెండునిమిషాలు మౌనం పాటించారు.

రెండు సంతాప తీర్మానాలనూ ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రతిపాదించారు. స్వర్గీయ వెంకట్రామయ్య కర్తవ్యదీక్ష, కాంగ్రెసు సంస్థపట్ల చూపిన అకుంఠిత విశ్వాసం గణనీయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన 48 వ సంవత్సరంలోనే అకాల మృత్యువుపాలైనారు. ఆయనగొప్ప సంఘటన కర్త, గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆయన సంస్థకెంతో ఎనలేని సేవ చేశారు. క్రిందటేడు గుంటూరులో ఎ. ఐ. సి. సి. సమావేశాలు జరిగినప్పుడు ఆయన సంఘటన శక్తి ఎంతటిదో విశదమైంది అని నర్సారెడ్డి నాయకుడు శ్రీ బ్రహ్మానంద రెడ్డి జోహార్లర్పించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ పి. రామగోపాల నాయుడు, నేషనల్ డెమోక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, వలువురు ముఖ్యులు నేడు స్వర్గీయ శ్రీ ఆలపాటికి జోహార్లర్పించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రిగా శ్రీ వెంకట్రామయ్య సమగ్ర మున్సిపాలిటీలచట్టాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రశంస నీయుడన్నారు. ఇటీవలగా శాసనసభ ఆమోదించిన ముఖ్యమైన శాసనాల్లో ఈ చట్టం ఒకటి అని ఆయన పేర్కొన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలోను, హరిజనాభ్యుదయ కృషిలోను శ్రీ గంటి కామయ్య కాలించిన సేవను కూడా శాసనసభ నేడు వస్తుతించింది.

గవర్నరు ప్రసంగంపై మరికొన్ని వ్యాఖ్యలు

శాసనసభ శాసనమండలి సభ్యుల సంయుక్త సమావేశంలో చేసిన గవర్నరు ప్రసంగంలో వాస్తవిక దృక్పథంతో ప్రజల జీవిత సమస్యలను పరిష్కరించవలెనన్న దృక్పథమే లేదు. అని శాసన సభ్యులు శ్రీ టి. కె. ఆర్ శర్మ అన్నారు. పెరుగుతున్న ధరలను అదుపులో పెట్టుట అస్తవ్యస్తంగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తావన రాయలసీమ గ్రామోద్యోగుల రాజీనామాల సమస్య, పెరుగుతున్న నిరుద్యోగుల సంఖ్య వర్షాభావం వల్ల కడప అనంతపురం జిల్లాలలో ముంచుకొస్తున్న కరువు ప్రమాదం ప్రభుత్వోగులకు శాశ్వతాలిక పరోయపు టండబేకవంటి సమస్యలేవి గవర్నరు ప్రసంగంలో ప్రస్తావించబడ లేదని తాము విడుదల చేసిన ప్రకటనలో శ్రీ శర్మ పేర్కొన్నారు,

గవర్నరు హరిజనవాడల వైద్యుతీకరణను గూర్చి ప్రస్తావించారు గాని హరిజనులకు ఇండ్లస్థలాలు ఇప్పించే సమస్యను తడవనందుకు శాసనసభ్యులు శ్రీ రాంగోపాలరెడ్డి విచారం వెలిబుచ్చారు. ఎరువుల కొరత పోచంపాడు ప్రాజెక్టుల విషయం ప్రసంగంలో లేదన్నారు

మధురలో మరో విశ్వవిద్యాలయం

మద్రాసు అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

మద్రాసు, జులై 27

మధురలో మరో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయతలపెట్టినట్లు మద్రాసు విద్యాశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు వెల్లడించారు.

ఇందుకు సంబంధించిన ఒక బిల్లును ఆయన నేడుఅసెంబ్లీలో ప్రతిపాదించారు

మధుర విశ్వవిద్యాలయం మద్రాసు విశ్వవిద్యాలయంవలెనే బోధనకు అనుబంధనకు వినియోగించ బడుతుంది. మధుర, రామనాథపురం, తిరునల్వేలి, కన్యాకుమారి జిల్లాలు ఈ విశ్వవిద్యాలయం క్రిందకువస్తాయి.

కార్మికులకు ఇతోధిక సౌకర్యాలు

పరిశ్రమలలో మానవ సంబంధాల గోష్ఠిని ప్రారంభిస్తూ కేంద్రమంత్రి ప్రస్తావన

కోయంబత్తూరు జులై 27

"కార్మికులకు మంచి ఉద్యోగ పరిస్థితులూ తగినంతగా గృహవసతి సౌకర్యాలూ వారికీ వారిపై ఆధారపడ్డ వారికీ వైద్యసదుపాయాలూ విద్యా సదుపాయాలూ ఇటువంటి ప్రాథమిక అవసరాలు తీర్చడం చాలా అవసరం" స పరిశ్రమలలో మానవ సంబంధాల అరించి చర్చించేందుకు యేర్పాటైన గువ్వమ సమావేశాన్ని ఈ రోజు కోయంబత్తూరులో ప్రారంభిస్తూ కార్మిక ఉపాధికల్పన శాఖల కేంద్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు.

కార్మికుల వ్యక్తిత్వం పెంపొందటానికి ఉద్యోగాభివృద్ధికి శక్తి సామర్థ్యాల గుర్తింపునకూ అవకాశాలను అధికం చేయాలని గూడా ఆయన అన్నారు.

కార్మికుల సాంఘిక అవసరాలను తీర్చి వారి జీవితాన్ని ఆనందదాయకమైందిగా తీర్చిదిద్దినప్పుడేపరిశ్రమలలో మానవ సంబంధాలు పెంపొందుతాయని భారతదేశం వంటిదేశాలలో పారిశ్రామిక కార్మికులు చాలామంది గ్రామప్రాంతాలకు చెందిన వారవటంతో యిది అవసరమనీ ఆయన అన్నారు

స్కాన్‌లాన్ ప్రణాళికవల్ల సత్ఫలితాలు సమకూడాలంటే కార్మికనాయకులు ఉత్పత్తులకు సంబంధించిన సమస్యలను చక్కగా అవగాహనచేసుకోవాలని మంత్రి ఈ పథకాన్ని గురించిచెప్పుతూ అన్నారు. అదేవిధంగా కంపెనీ నిర్వహణ గూడా విమర్శలను సహృదయతతో స్వీకరించి కార్మికులతో విషయాలను చర్చించటం అవసరమని గూడాఅన్నారు.

కార్మిక విద్యా వ్యవహారాలను చూచే కేంద్రమండలి ఇప్పటికప్పుడే 28 ప్రాంతీయ కేంద్రాలనూ 42 ఉప ప్రాంతీయ కేంద్రాలనూ యేర్పాటు చేసిందనీ వీటిలో రెండులక్షలకు పైగా కార్మికులు శిక్షణ పొందుతున్నారనీ. మంత్రి పేర్కొన్నారు తృతీయ ప్రణాళికాకాలానికి ఈవత్సరం క్రింద సుమారు మూడులక్షలమంది కార్మికులు శిక్షణ పొందవచ్చని అంచనా. అదే విధంగా చతుర్థ ప్రణాళికాకాలానికి సుమారు పదిలక్షలమంది కార్మికులు శిక్షణ పొందగలరని అంచనా వేయటం జరిగింది అంటూ దేశంలో కార్మికులు యజమానులు గొప్పగా సహకరించి ఈ ఘనవిజయాన్ని సాధించటానికి సహాయపడినందుకు మంత్రి సంతోషాన్ని వెలిబుచ్చారు. కార్మిక విద్యాశాఖకానికి ఈవత్సరం క్రింద సుమారు మూడులక్షలమంది కార్మికులు శిక్షణ పొందవచ్చని అంచనా వేయటం జరిగింది అంటూ దేశంలో కార్మికులు యజమానులు గొప్పగా సహకరించి ఈ ఘనవిజయాన్ని సాధించటానికి సహాయపడినందుకు మంత్రి సంతోషాన్ని వెలిబుచ్చారు. కార్మిక విద్యాశాఖకానికి ఈవత్సరం క్రింద సుమారు పదిలక్షలమంది కార్మికులు శిక్షణ పొందగలర

30-7-65 శుక్రవారం 2-30 కు మ్యాట్నీతో ప్రారంభం

ప్రతి రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

30-7-65 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప విడుదల

శ్రావ్యమైన సంగీతంతో అత్యద్భుతనాతనమైన నృత్య సన్నివేశములతో నిండిన చిత్రం

డిమ్‌ప్లే ఫిల్మ్స్:

ఏక్ సపేరా ఏక్ లుటేరా

తా॥ ఫిరోజ్‌ఖాన్, కుమ్ కుమ్, ఉమాదత్, సుందర్.

నిర్మాత అండ్ దర్శకుడు: నరేష్‌కుమార్ — సంగీతం: ఉషాఖన్న

దిల్ షాద్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

మరియు బషాష్ - గుల్బర్గా — మెజిస్టిక్ - జాల్నా

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేడే చూడండి — నేడే చూడండి

ప్రతి రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

దేవరకొండవార్తలు

దేవరకొండ, జులై 27

జి.వి. ఉన్నత పాఠశాల విద్యార్థుల సంఘం ఎన్నికలు ఈనెల 23న జరిగినవి. శ్రీ ఎన్. సత్యనారాయణ అధ్యక్షుడు, శ్రీ జి. సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎం. పురుషోత్తమరెడ్డి చర్చాసంఘ కార్యదర్శి, శ్రీ ఎం. కృష్ణయ్య డ్రామా కార్యదర్శి.

× + +

ప్రాథమిక పాఠశాల కామేపల్లిలో 6వ తరగతికి ఈనెల 23న దేవరకొండ సమితి ఇన్‌చార్జి బి.డి.ఓ. శ్రీ టి. నాగిరెడ్డి ప్రారంభోత్సవము చేశారు. శ్రీ వి. నారాయణ్‌రెడ్డి సీనియర్ (విద్యావిస్తరణాధికారి) అధ్యక్షత వహించారు. శ్రీ లింగయ్య (ప్ర ఉ.) పాఠశాలనివేదిక చదివారు. శ్రీ వి. శ్రీరాములు, శ్రీరంగారెడ్డి (ఇ.ఓ.లు) శ్రీ హన్మంతరావు (గ్రామపంచాయతి అధ్యక్షులు) ప్రసంగించారు.

....

పంచాయతిసమితి దేవరకొండ ఆవరణలో ఈనెల 21న "కుటుంబ నియంత్రణ" ఉత్సవము శ్రీ కె నాగిరెడ్డి బి.డి.ఓ. అధ్యక్షతనజరిగింది. డాక్టర్ శివశంకర్‌రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము గుడిపల్లి మెడికల్ ఆఫీసర్) లూప్ విధానమును, కుటుంబ నియంత్రణ వలన లాభములను వివరముగా బోధించారు. కుటుంబ నియంత్రణ గురించి సినిమా ప్రదర్శించబడినది.

....

దేవరకొండ బాలికోన్నత పాఠశాలలో 11వ తరగతికి ఈనెల 21న జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆరుట్ల లక్ష్మీనర్సింహారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి జి. సుశీల (ప్ర ఉ) స్వాగతం చెప్పారు. విద్యాకమిటీఅధ్యక్షులు శ్రీ ఎం. కొండల్ రావు, శ్రీ ఎం. రంగారెడ్డి అడ్వొకేటు, శ్రీ వి. వెంకటేశ్వరరావు హైస్కూలు హైడ్మాస్టరు, శ్రీ ఎం.ఎల్.ఎన్. మూర్తి ఈ సందర్భములో ప్రసంగించారు.

....

దేవరకొండ బాలికోన్నత పాఠశాల విద్యార్థిసంఘఎన్నికలు ఈనెల 24 న జరిగినవి. ఈక్రిందివారు ఎన్నికైనారు: కె. అనసూయ అధ్యక్షురాలు, టి. శకుంతల ప్రధాన కార్యదర్శి, పి. జోహన్న సంయుక్త కార్యదర్శి, ఎ. కె రేచల్ సాంస్కృతికకార్యదర్శి, డి. గ్రేస్ (చర్చాసంఘకార్యదర్శి), జి.. వాసుదేవమ్మ ఆటలకార్యదర్శి.

....

ఈ నెల 22 న భట్లపల్లి గ్రామ పట్వారి శ్రీ వి. సీతరాములు ఎండిన్ బాగి దేవరకొండలో ఆత్మహత్యచేసుకొన్నాడు. వీరివయస్సు 40సం॥లు.

—....

శ్రీ ఏకవింశతి రుద్రయాగ మహోత్సవం

శివంపేట, జులై 27

స్వస్తి శ్రీ నిర్వానసనామ సం॥ర శ్రావణ శు॥1గురువారం మొదలు బ॥8గురువారం (29-7-65నుండి 26-8-65వరకు)శివంపేట గ్రామంలో శ్రీ ఏకవింశతి రుద్రయాగ మహోత్సవము జరుగును.

ప్రతినిత్యము ఉదయం: 8 గంటల నుండి మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకము. మధ్యాహ్నము: 3 గంటల నుండి 4గంటలవరకు పురాణ కాలక్షేపము, సాయంత్రము: 4 గంటలనుండి 8గంటలవరకు హరికథా కాలక్షేపము రాత్రి: 8గంటలనుండి 9గంటలవరకు ప్రదోషపూజ ఉంటాయి. ప్రతి సోమవారము సాయంత్రము శ్రీ ఉమామహేశ్వరులకు ప్రదోషపూజ భాద్రపద శు॥ 8ఆదివారము హరికథాకాలక్షేపము మహోత్సవం, భాద్రపద శు॥ 4 సోమవారము సిద్ధి వినాయకవ్రతము, సత్యనారాయణవ్రతము, భాద్రపద శు॥ 4సోమవారమునుండి శు॥ 18బుధవారమువరకు గణపతి నవరాత్రోత్సవములు కూడా జరుపబడుతాయి.

శివంపేట రావడానికి సికింద్రాబాదు-మన్మాడు లైనులో గల బాహ్మణపల్లి స్టేషనులో దిగవలయును.

....

మల్టీపర్పస్ హైస్కూల్ విద్యార్థి సంఘ ఎన్నికలు

సిద్దిపేట, జులై 27

శ్రీమతి పి. ఎల్. దేవ ప్రకాశం. (ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన విద్యార్థి సంఘ ఎన్నికలు 23 వ తేదిన జరిగాయి. ఈ క్రింది వారు ఎన్నుకొనబడినారు:

జి. చెన్నయ్య: అధ్యక్షులు, ఎం.వి. రమణారెడ్డి: కార్యదర్శి, ఎన్.ప్రకాశరెడ్డి; సాంస్కృతికకార్యదర్శి. అహ్మద్: క్రీడా కార్యదర్శి.

ఆలపాటి ఆదర్శ వ్యక్తి అని శాసన మండలి జోహార్లు

హైదరాబాద్, జులై 27

ఈ వేళ ఉదయం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశమై రాష్ట్ర మున్సిపల్ పరిపాలనాశాఖ మాజీ మంత్రి స్వర్గీయ ఆలపాటి వెంకట్రామయ్యకు జోహార్లర్పించింది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించిన సంతాప తీర్మానం ఆమోదించబడిన అనంతరం మండలి సమావేశం వాయిదాపడింది.

స్వర్గీయ ఆలపాటి నిజంగా పేదల ప్రతినిధి కాకుండా పేదల పెన్నిధి కూడానని ముఖ్యమంత్రి తమ సంతాపము వెల్లడిస్తూ అన్నారు. ఆయన మీద ఎన్నో ఆశలు పెట్టుకొన్నామన్నారు. రాత్రి ఎడతెగని పాన కురిసినా లెక్కచేయక తెనాలి నగరంలో యాభైవేల ప్రజలూ-స్త్రీలనక బాలలనక ఆలపాటి అంత్యక్రియల ఊరేగింపులో పాల్గొనడమే ఆయనకుగల ప్రజాభిమానానికి నిదర్శనమని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మండలి కమ్యూనిస్టు నాయకుడు మగ్దూం మొహియుద్దీన్ మాట్లాడుతూ స్వర్గీయ ఆలపాటి సమస్యలైనా సంకుచిత పార్టీ దృక్పథానికి అతీతముగా పరిశీలించేవారనీ ఆయన తీసుకొన్న నిర్ణయాలన్నీ శాశ్వతమైనవనీ జోహార్లర్పించారు.

శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర పరిపాలనను తెలుగులో నిర్వహించడమెలాగో ఆలపాటి వెంకట్రామయ్య చూపారనీ ఆయన చూపిపోయిన పద్ధతుల్ని ప్రభుత్వము అమలు పరచవచ్చునని అన్నారు. దేవాలయ సంస్కరణలు మత్రగంథాల ప్రాచుర్యకల్పన ఆయన ఉద్దేశించిన పథకాలనీ ఆయన తర్వాతి వారు వాటిని చేపట్టి నిర్వహించాలనీ శ్రీ సిద్ధారెడ్డి కోరారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య తన సంతాపాన్ని వ్యక్తం చేసి స్వర్గీయ ఆలపాటి దైవభీతికల వ్యక్తి అనీ అమోఘమైన ప్రభుత్వ శక్తి కలవాడనీ జోహార్లర్పించారు.

—....

ఫిల్ము నిర్మాణ సంస్థ విద్యార్థులు తీసిన చలన చిత్రాలు

నేడు ఢిల్లీలోప్రదర్శన

న్యూఢిల్లీ, జులై 27

భారతఫిల్మునిర్మాణసంస్థ శాలూకు పట్టభద్రులు, ఈ సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తీసిన ఏడు చలనచిత్రాలు జులై 28వ తేదీన ఇక్కడజాతీయదృశ్యశ్రవ్యవిద్యాసంస్థ శాలూకు మందిరములో ప్రదర్శిస్తారు. యీ కార్యక్రమం రాత్రి 7 గంటల నుండి 8-30 వరకు ఉంటుంది చలన చిత్ర ప్రదర్శన ప్రారంభము కావడానికి ముందు యీ సంస్థ విభాగాధ్యక్షులు శ్రీ జగత్ మురారి ప్రారంభోపన్యాసం చేస్తారు. ఇలా ప్రదర్శితమైన ఏడు చలన చిత్రాలలోమూడు బాలుగు చిత్రాలు యీ సంస్థలో శిక్షణ పూర్తి చేసిన డిప్లొమాధారులు తీసినవి మరో రెండు (అయిదు నిముషాల చిన్న చిత్రాలు) యీ సంస్థలో 22వ సంవత్సరం విద్యార్థులు తీసినవి. వీటితరువాత "భయం" పేరుతో యీ సంస్థ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఘటక్ తీసిన చిత్రం ప్రదర్శించబడుతుంది.

—....

నగరంలో శ్రీమతిఇందిరాగాంధి కార్యక్రమం

హైదరాబాదు, జులై 27

కేంద్రసమాచార రేడియోమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాదు నగరములోని కార్యక్రమ విశేషాలను గురించిన రేడియో నివేదికను జులై 29 రాత్రి 10 గంటలకు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని విజయవాడ కేంద్రము నుంచి కూడ ప్రసారమవుతుంది.

సత్యనారాయణవ్రతము, భాద్రపద శు॥ 4సోమవారమునుండి శు॥ 18బుధవారమువరకు గణపతి నవరాత్రోత్సవములు కూడా జరుపబడుతాయి.

శివంపేట రావడానికి సికింద్రాబాదు-మన్మాడు లైనులో గల బాహ్మణపల్లి స్టేషనులో దిగవలయును.

....

మల్టీపర్పస్ హైస్కూల్ విద్యార్థి సంఘ ఎన్నికలు

సిద్దిపేట, జులై 27

శ్రీమతి పి. ఎల్. దేవ ప్రకాశం. (ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన విద్యార్థి సంఘ ఎన్నికలు 23 వ తేదిన జరిగాయి. ఈ క్రింది వారు ఎన్నుకొనబడినారు:

జి. చెన్నయ్య: అధ్యక్షులు, ఎం.వి. రమణారెడ్డి: కార్యదర్శి, ఎన్.ప్రకాశరెడ్డి; సాంస్కృతికకార్యదర్శి. అహ్మద్: క్రీడా కార్యదర్శి.

అస్సాం రైఫిల్ దళం వారికి బహుమతుల సేకరణ

హైదరాబాదు, జులై 27

నేపాలోని సరిహద్దు ప్రాంతాలందు ఇటీవలనే పర్యటనముగించిన అస్సాం రాష్ట్ర ప్రభుత్వ రక్షణ వ్యవహారాల సలహా సమితి స్టేట్ డిఫెన్స్ అడ్వైజరీ కౌన్సిల్-యొక్క సంక్షేమ సౌకర్యాల సంఘము ఆప్రాంతములో ఉంటున్న అస్సాం రైఫిల్ దళంవారికి తదితర సైనిక పోలీసుదళాల వారికి అవసరమైన వస్తువులపట్టికలను కేంద్ర పౌర సమితికి-సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్-పంపించింది. ప్రజలనుండి విరాళరూపంగా వీలయినన్ని వస్తువులను సేకరించి కేంద్ర పౌరసమితి అధ్యక్షునిపేరిట-ఛైర్మన్, సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్, రాష్ట్రపతి భవన్-న్యూఢిల్లీ,4కు పంపవలసినదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రక్షణ సంఘానికి-ఆంధ్రప్రదేశ్ స్టేట్ పీపుల్సు డిఫెన్స్ కమిటీకి-కేంద్ర పౌర సమితి విజ్ఞప్తి చేసింది.

అవసరమైన వస్తువులు నేపాలంతంలో వున్న అస్సాం రైఫిల్సుకు సంబంధించిన పోలీసు దళాలను -టూన్సిస్టర్లు, గ్రామఫోన్‌లు, గ్రామఫోను రికార్డులు, హార్మోనియంలు, క్యారమ్‌బోర్డులు, చిరిస్ కెక్కర్లు, కెరీ పుల్లోవర్లు, బ్లాంకెట్లు, మఫ్‌లర్లు, దస్తీలు- చేతి రుమాళ్ళు-దుగ్గిళబ్లా, మెడల్, మంజీరా, చీట్లపేకలు కట్టలు బ్యాడ్మింటన్ సెట్, సెక్ మరియు లాడర్ కంప్లీట్,తలనూనె, టిన్నోల్ పుడ్, పురుషుల దుస్తులు సబ్బు, దువ్వెన, అద్దం, పుస్తకాలు పత్రికలు,

పాసీఘాట్ నేపాల్‌లోని కేంద్ర రిజర్వు పోలీసులకు కావలసినవి.

రేడియో టూన్సిస్టర్లు హార్మోనియం, డోలక్, ఫిమ్‌టొఖ్‌టాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, వాలీబాల్ నెట్-వల-ఇన్‌ప్లేటర్, టెన్నిస్ కాయిట్ రింగ్స్, టెన్నికాయిట్ సెట్స్ చీట్లపేకలు కట్టలు, చదరంగము బోర్డులు, డాట్‌కంప్లీటు, చోపెటు మరియు కాయిన్ సెట్లు.

డాపోరిజో జిల్లాలోఉన్న పోలీసు దళానికి బ్యాడ్‌మింటన్ కంప్లీటు, షట్టల్ కాక్స్, వాలీబాల్ కంప్లీటు ఫుట్‌బాల్, ఫుట్‌బాల్ బ్లాడర్-విడిగా టెన్నికాయిటురింగ్ కంప్లీటు, క్యారంబోర్డు కంప్లీటు, మోనోపోల్, డాటుబోర్డు, చీట్లపేకలు-కట్టలు-చదరంగంబోర్డు, హార్మోనియం, దుగ్గిళబ్లా థోలక్ మరియు ఝుంకర్.

హైదరాబాదు రాజ్‌భవన్‌లోఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారక్షణ సంఘపు సంక్షేమ విషయాల ఉప సంఘము కార్యదర్శిద్వారా గానీ లేక హైదరాబాదు పురపాలక సంఘము మేయరు ద్వారా గానీ లేక జిల్లా ప్రజారక్షణ సంఘాల అధ్యక్షులయిన జిల్లాకలెక్టరుద్వారాగాని వస్తువులను ఢిల్లీలోని కేంద్ర పౌర సమితికి పంపించవచ్చును.

....

పశ్చిమ గోదావరిజిల్లా బియ్యం పరిస్థితి

ప్రజలకు సరైన బియ్యం దొరకక ఇబ్బంది

తాడేపల్లిగూడెం, జులై 27

పశ్చిమ గోదావరిజిల్లా ఒకటిన్నర లక్షల టన్నుల మేరకు సాధారణ బియ్యాన్ని ఉప్పుడు బియ్యాన్ని రవాణాచేసి తన కోటాను పూర్తి చేసుకున్నది. ఈబియ్యం ఎగుమతితో పశ్చిమ గోదావరిజిల్లా ప్రజలకు బియ్యం దొరకక ఇబ్బంది ఏర్పడుతున్నది.

మొదటిపంట అక్కుర్లు సన్న కృష్ణ కాటుకల కొరత ప్రభుత్వం ప్రజలకై విడుదలచేసిన బియ్యం నాణ్యతను కంట్రోలు చేయలేక పోవడమువల్ల రెండవపంట గరికసన్నలు బంగారు తీగెలు బియ్యం ఖర్చయిపోయినవి. దీని ఫలితంగా అక్కుళ్ళలో గరిక సన్నలు అకుసన్నలు కలిపి అమ్ముకున్నారు. రెండవపంట గరిక సన్నలు అధికధరలకు ఈజిల్లాలో అమ్ముడుపోతున్నది. పరిస్థితి ఈవిధంగా ఉన్నందున ఆగస్టు నెలలో ఈజిల్లానుండి 12వేల టన్నుల బియ్యాన్నే ఎగుమతి చేయాలని పరిమితం చేసింది.

ప్రకటన

విద్యుచ్ఛక్తి వినియోగదారుల సౌకర్యార్థము, విజయనగర్ కాలనీలో అడనపు కౌంటర్, 2-8-65 నుంచి తెరువబడును. దీనియందు, డిప్యూటి చీఫ్ అకౌంటెంట్, ఎలక్ట్రిసిటి రెవెన్యు నం. 1, హైదరాబాద్ ఆధీనములో ఉన్న, A. B. D. E. మరియు S సర్కిల్సుకు, సంబంధించిన విద్యుచ్ఛక్తి బిల్లులు అన్నియు అంగీకరింపబడును.

టి. యస్. చొక్కనాథన్
సూపరింటెండింగ్ ఇంజనీర్,
(అపరేషన్ సర్కిల్) హైదరాబాద్-(అం.ప్ర.)

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 27-7-1965

17 మంది మున్సిపల్ కౌన్సిలర్ల కోర్కెను పురస్కరించుకొని 1955 సంవత్సరపు హెచ్. ఎం. సి. సెక్షన్ 88 (డి)ని అనుసరించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం శనివారం 7 ఆగస్టు 1965 వగలు మూడు గంటలకు చార్మినార్‌లోని కార్పొరేషన్ హాలులో మున్సిపల్ నియోజకవర్గాలకు డబ్బుకేటాయింపు ప్రతిపాదనను పరిశీలించుటకు మేయర్ ఉత్తర్వు ననుసరించి జరుగుతుంది.

కార్యదర్శి

అత్యుత్తమ విలువనిచ్చే అన్తి కొనుటకు

అపురూపావకాశము

సుల్తాన్‌బజార్ బడీచావిడి ఎదుట సిమెంటురోడ్‌పైన కుతబీగూడ వెళ్ళే రోడ్‌పైన వ్యాపార కేంద్రములలో గల మూడంతస్తుల బంగ్లా నెం॥ 806 నుండి 810 వరకు.

1-8-1965 ఆదివారం ఉ॥ 10-30 లకు వేలం ద్వారా అమ్మబడును. ఈ భవనము ప్రదేశంలో ఎక్కువ పాటదారుపేర బహిరంగ వేలం ద్వారా మాత్రమే అమ్మబడును. వివరములు గల ఉర్దు, ఇంగ్లీషు కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

కె. మూసా అండ్ సన్స్, అక్షనీర్స్
దివాన్‌దేవిడి, హైదరాబాద్ ఫోన్: 44111

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీస్

దిగువ సుదాహరించిన పనికి 7-8-65 శనివారం మధ్యాహ్నం 18-0 గం॥ వరకు నిర్ణీతఫారములో పర్సంటేజ్ పద్ధతులపైన సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	పనియొక్క అంచనా ఖరీదు	సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం	మొత్తం డిపాజిట్
సింగరేణి:- యార్డులో అడనపు సౌకర్యముల ఏర్పాటు.	1,20,000/-	600/-	2,400/-	3,000/-

పని ప్రారంభించుటకు ఉత్తర్వులు పొందిన తేదీనుండి 8 నెలలలోపు పని పూర్తి చేయవలెను.

ఇతర వివరములు టెండర్ ఫారములు రు. 2/- (రెండు రుపాయిలు మాత్రమే) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

రేపే ఉదయం 12-30 గంటల ఆటతో
గొప్ప ప్రారంభం
సుదర్శన్ చిత్రా సమర్పించు
దారాసింగ్ & ముంతాజ్ నటించిన

బాక్సర్

తా॥ తబుసమ్, షేరి, రాజన్‌కపూర్, కమ్మో, మృదుల, కేసరి.
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారెలాల్
దర్శకత్వం: రాధాకాంత్
నిర్మాణం: ద్వారకదాస్, శ్రీనాథ్‌దాస్

అశోక్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్.

రేపే సా॥ 3-30 కు గొప్ప విడుదల

ప్రజలు ప్రేక్షకులచే పొగడబడిన అత్యుత్తమ చిత్రం

ఎస్కేపెడ్ ఇన్ రష్యా

(వంతరంగుల్లో)

—: అదనపు ఆకర్షణ :—

రాకెట్ టు మూన్

(రంగుల్లో నాలుగు రీళ్ళు)

ప్రభాత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—ఆల్ ఇండియా పిక్చర్స్ (మద్రాస్) రిలీజ్

ఇంటింటా ఇలవేల్పుగా వెలసే ఉత్తమ ఇల్లాలు...

కర్తవ్య నిర్వహణలో కష్ట సుఖాలకు తృణప్రాయంగా గైకొని కుటుంబాన్ని సుఖ సంతోషాలతో తీర్చిదిద్దగల నైపుణ్యం భారతీయ మహిళకే దక్కింది.

ప్రతివారు తమ కుటుంబములోచూచి ఆనందించవలసిన అత్యుత్తమ కుటుంబ గాథా చిత్రం.

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ ఆర్ట్స్:

దేవత (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఫేమస్ ది డాగ్), వంగర.

నిర్మాణం: బి. పురుషోత్తం — సంగీతం: ఎస్. పి కోదండపాణి

దర్శకత్వం: కె. హేమాంబరధరరావు

సాగర్ హైద్రాబాద్ — అంజలి సికింద్రాబాద్

ఆగస్టు 1వ తేది వరకు ప్రతిరోజు 4 ఆటలు:
ఉ॥ 10-30, 2-30, 6-00, 9.10

మరియు లక్ష్మీ-వరంగల్ — అశోక్-నిజామాబాద్

—వాసి రిలీజ్

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hydrabad (A)